



# విజయభాను







విశాఖపట్నం, బుధవారం 27-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 274 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## ఓ కుటుంబం కోసం దేశాన్నే జైలుగా మార్చారు

- ఎమర్జెన్సీ నాటి చీకటి రోజులని గుర్తుచేసుకున్నారు
- దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ విధించినట్లుంది
- కాంగ్రెస్‌పై విరుచుకుపడిన మోదీ..!



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఓ స్థాయిలో విరుచుకుపడ్డారు. 1975లో కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ విధించినప్పుడు ఏంజరిగిందో నేటి యువత తెలుసుకోవాలన్నారు. కేవలం కొద్ది మంది ప్రయోజనాల కోసమే గాంధీ కుటుంబం నాడు ఎమెర్జెన్సీ విధించిందన్నారు. ఎమర్జెన్సీ విధించి 43 ఏళ్లు నిండిన సందర్భంగా ముంబైలోని బిర్లా మాతుశ్రీ ఆడిటోరియంలో ఎమర్జెన్సీ నాటి చీకటి రోజులు అన్న అంశంపై ఓ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీ ప్రసంగిస్తూ...

అధికారంలో ఉండాలన్న దురాశ కారణంగా ప్రజాస్వామ్యాన్ని బలిచేశారు. ప్రజల్లో ఎంతో గౌరవమున్న రాజకీయ నేతలను సైతం జైళ్లలో పెట్టారు. కేవలం ఒక్క గాంధీ కుటుంబం లబ్ది పొందడం కోసమే ఇదంతా చేశారు.. అని మోదీ దుయ్యబట్టారు. న్యాయవ్యవస్థను గొంతునొక్కారు. అభిశంసన తీర్మానాన్ని కూడా తీసుకొచ్చారు. ఎవరైనా ఎదురుతిరిగితే వాళ్లకు జైలే గతి అన్న పరిస్థితి కల్పించారు... అని ప్రధాని గుర్తుచేశారు. ప్రతిపక్ష పార్టీలు మళ్లీ ఎమర్జెన్సీ నాటి రోజులను తీసుకురాకుండా తన తోటి పౌరులంతా అప్రమత్తంగా ఉండాలని మోదీ పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధించిన సంవత్సరాల్లో

తరువాయి 2లో..

# హామీల 'బాబు'ను నమ్మకండి




- వచ్చే ఎన్నికల్లో రామన్నరాజ్యం ఖాయం!
- పాశర్లపూడి-బోడసకుర్రు వంతెన ప్రారంభం
- ఉత్సాహంతో పాల్గొన్న యువత.. అడుగడుగునా నీరాజనాలు

అమలాపురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం ఆయనకు ఘనస్వాగతం లభించింది. పాశర్లపూడి-బోడసకుర్రు వంతెన నుంచి ప్రారంభమైన ఈ యాత్రకు భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. తమ పార్టీ అధినేత జగన్‌తో ఫొటో సెల్ఫీలు తీసుకునేందుకు... కరచాలనం చేసేందుకు... పాదయాత్రలు అడుగులో అడుగులు వేసేందుకు ఎగబడ్డారు. ఉదయం బోడసకుర్రు-పాశర్లపూడి వంతెన నుంచి బోడసకుర్రు, పేరూరు, వై జంక్షన్‌కు చేరుకుంది. ఎక్కడికక్కడ ప్రజలకు అభివాదాలు చేస్తూ... ప్రజా సమస్యలపై విజ్ఞాపనలు అందుకుంటూ సాగింది. వైసిపి అధినేత జగన్‌కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, భోజన వసతులను కల్పించారు. బోడసకుర్రు వంతెన నుంచి కామనగరువు వరకూ పండుగ వాతావరణం నెలకొంది.

## త్వరలో 20వేల ఉద్యోగాల భర్తీ!

- ముఖ్యమంత్రి నిర్ణయం
- బూత్ కమిటీలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేస్తాం
- వచ్చే ఎన్నికల్లో కూడా తెదేపాదే గెలుపు
- తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు వెల్లడి

అమరావతి: త్వరలోనే రాష్ట్రంలో భారీ సంఖ్యలో ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. సుమారు 20వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చే అంశంపై తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. భేటీ అనంతరం ఈ విషయాన్ని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు వెల్లడించారు. తెదేపా రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ ఉక్కు దీక్షకు మద్దతుగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నట్లు కళా తెలిపారు. రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం 1500 రోజుల పాలన పూర్తవుతున్న సందర్భంగా జులై 16న గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. నాలుగు నెలల్లో 75 రోజులు గ్రామ దర్శినిలో భాగంగా గ్రామ సభలు నిర్వహించనున్నారు. వచ్చే ఎన్నికలపై ఇటీవల వచ్చిన సర్వేల పట్ల వివిధ పార్టీలు పలు వ్యాఖ్యలు చేస్తున్నాయనీ, ఎవరేమన్నా నూటికి నూరు శాతం ప్రజలు తెదేపాతోనే ఉన్నారని ధీమాగా చెప్పారు. ఉద్యమంలా సాగుతోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. తెదేపా మళ్లీ రాకుంటే రాష్ట్రం ఏమైపోతుందనే ఆందోళన ప్రజల్లో నెలకొందన్నారు. వచ్చే ఎన్నికల్లో విజయం నల్లేరుపై నడకేనని, ఈ లోపు బూత్ కమిటీలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని నిశ్చయించామని తెలిపారు.



## తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు

**ముందస్తు ఎన్నికలకు వెళ్లం .. మంత్రి నారా లోకేశ్**

అమరావతి: ఏపీలో ముందస్తు ఎన్నికలకు వెళ్లమని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఐదేళ్లు పాలించమని ప్రజలు తీర్పు ఇచ్చారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తానని వెల్లడించారు. ఈసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం కచ్చితమన్నారు.

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే లోపల వేస్తామని హెచ్చరించారు. సైబర్ చట్టం ప్రకారం వ్యవహరిస్తామన్నారు. తనపై అవినీతి ఆరోపణలు చేసే వారు ఆధారాలతో రుజువు చేయాలని సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయొద్దన్నారు. ఐటీ రంగంలో 2లక్షల ఉద్యోగాలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. వైఎస్ హయాంలో కుప్పానికి మీటర్ రోడ్డు కూడా వేయలేదని ఆరోపించారు. కానీ టీడీపీ ప్రభుత్వం మాత్రం పులివెందులకు రోడ్డు వేసినట్లు తెలిపారు. వచ్చే కేబినెట్‌లో నిరుద్యోగ భృతిపై తుది రూపం ఇస్తామని వెల్లడించారు. అలాగే విధివిధానాలు కూడా ప్రకటిస్తామని లోకేశ్ స్పష్టం చేశారు.

## అవినీతిలో 'బాబు'కు ఆస్కార్ సరిపోదు

**ధర్మపోరాట దీక్ష చేయడం హాస్యాస్పదం**

**బీజేపీ నేత సోము వీర్రాజు ఆరోపణాస్త్రాలు**



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి బీజేపీ నేత సోము వీర్రాజు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. అవినీతిలో సీఎం చంద్రబాబుకు ఆస్కార్ అవార్డు కూడా సరిపోదని వ్యాఖ్యానించారు. ప్రతి ప్రాజెక్టు చంద్రబాబుకు ఉపాధి హామీగా మారిపోయిందని విమర్శించారు.

సర్వశిక్షా అభియాన్ నిధులు లక్షన్నర కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. అధర్మ ప్రభువు ధర్మపోరాట దీక్ష చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పోలవరం కాల్వ పనుల్లో అవినీతికి పాల్పడుతున్న దేవినేని ఉమకు బీజేపీని విమర్శించే హక్కు లేదని ధ్వజమెత్తారు. కడపలో షుగర్ ఫ్యాక్టరీ, డెయిరీని తెరిపించిన తర్వాత.. సీఎం రమేష్ స్టీల్ ఫ్యాక్టరీపై మాట్లాడితే బాగుంటుందని సోము వీర్రాజు హితవు పలికారు.






## గంజాయి, మత్తు పదార్ధాలు రవాణా చేసేవారిని కఠినంగా శిక్షించాలి

- కళాశాలల్లో మాదక ద్రవ్యాలు నిరోధించే స్క్వాడ్‌లు వుండాలి
- విశాఖలో 10 కోట్ల నిధులతో లేబొరేటరీ ఏర్పాటు
- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో వక్తలు



విశాఖపట్నంః గంజాయి, మత్తు పదార్ధాల వినియోగంతో వ్యక్తులే కాకుండా, కుటుంబాలకు తద్వారా సమాజానికి హాని కలుగుతుందని, వాటిని అరికట్టడానికి చట్టంలోని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని సిఐడి అదనపు డిజిపి అమిత్ గార్గ్ తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన వర్క్‌షాప్‌నందు డిజిపి అమిత్‌గార్గ్ మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాప్‌ల వలన అధికారులు తమ సామర్ధ్యానిన పెంచుకోవచ్చునని అన్నారు. మంగళవారం ఉదయం వైఎంసిఎ నుండి నోవాటెల్ వరకు ర్యాలీ నిర్వహించిన

తరువాయి 2లో..




# ఈనెల 30న దళితతేజం- తెలుగుదేశం బహిరంగ సభ






విశాఖపట్నం: ఈనెల 30వతేదీన దళితతేజం-తెలుగుదేశం బహిరంగసభ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లా నాయకులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. రాష్ట్రంలో 50వేల పోలింగ్ బూతులు వున్నాయని, ఇంచుమించు అన్ని నియోజకవర్గాల్లో బూత్ కమిటీకి పదిమంది చొప్పన కమిటీలు నియమించుకున్నామని, ఆ బూత్ కమిటీలు ఒక్కొక్క బూత్ కమిటీకి ఒక కన్వీనర్ నియమించడం జరిగిందని, రాష్ట్రం మొత్తం మీద 42,272 కన్వీనర్లను ఎంపిక చేయడం జరిగిందని, ప్రతీ బూత్ కన్వీనర్ పదిమంది సేవా మిత్రులకు బాధ్యుడని, ఈ బూత్ కన్వీనర్లందరకి మొదటి విడత ట్రైనింగ్ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీ సమావేశాలు, నెలవారీ నివేదికలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అన్ని విషయాలు కూలంకుషంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఎన్‌టిఆర్ భవన్, జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి రాష్ట్ర ఎక్సైజ్‌వాఖామంత్రి కొత్తపల్లి సామ్యూల్ జవహర్, విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, గణబాబు, పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, పీలా గోవిందు, గవిరెడ్డి రామానాయుడు, కాకి గోవిందరెడ్డి, బుద్దా నాగ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అయ్యన్న గుంటూరు పార్టీ కార్యాలయంలో పాల్గొన్నారు.

రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు విజయనగరం పార్టీ కార్యాలయంలో పాల్గొన్నారు. బండారు సత్యనారాయణమూర్తి కాకినాడలో పాల్గొన్నారు.

## ఘనంగా అశోక్ గజపతిరాజు జన్మదిన వేడుకలు



విజయనగరం: మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజ పతిరాజు 68వ జన్మదినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ సందర్శకుల రాకతో ఆయన బంగ్లా సందడిగా మారింది. కేంద్రమంత్రికి జన్మదిన శుబాకాంక్షలు తెలియజేసేందుకు నాయకులు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు బారులు తీరారు. తొలుత తమ ఇలవేల్పు పైడితల్లమ్మను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ పూజారులు అయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోటలో ఉన్న ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కోట ప్రాంగణంలో ఉన్న పివీజీ రాజు విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం అశోక్ బంగ్లాలో తన సతీమణి సునీలాగజపతి, కుమార్తె అదితితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డా.శోభాస్వాతిరాణి ఆధ్వర్యంలో ఎయిడ్స్ బాదిత పిల్లలకు పౌష్టికాహారంతో కూడిన కిట్లును పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయకులు, ప్రజాప్రతినిదులు అశోక్ గజపతిరాజుకు జన్మదిన శుబాకాంక్షలు తెలిపి ఆయనతో కరచాలనం చేసేందుకు పోటీపడ్డారు. అనంతరం పేర్ల వారి వీదిలో ఉన్న డఫ్ అండ్ డమ్ స్కూలు విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ప్రేమ సమాజంలో వృద్దులకు దుస్తులు, స్వీట్స్,కాస్మోటిక్స్ పంపిణీ చేశారు. అనంతరం పూల్‌బాగ్ లెప్రసీ కోలనీలో బియ్యం, నిత్యవసర వస్తువులు, స్వీట్స్, టబ్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, తేదేపా జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు,ప్రదాన కార్యదర్శి ఐవిపీ రాజు,ఎమ్మెల్యేలు మీసాలగీత,పతివాడ నారాయణస్వామి నాయుడు, కేఏనాయుడు, కోళ్ల లలితకుమారి, మాజీ మంత్రి కిమిడి మృణాళిని, బొబ్బిలి చిరంజీవులు, ఎమ్మెల్సీలు గుమ్మడి సంధ్యారాణి, ద్వారపురెడ్డి జగదీష్, మున్సిపల్ చైర్‌పర్సన్లు, ప్రసాదుల రామకృష్ణ, తూముల అచ్చుతవల్లి, ద్వారపురెడ్డి శ్రీదేవి, పార్టీ నాయకులు గులిపల్లి గణేష్, కంది చంద్రశేఖర్, కొండపల్లి భాస్కరరావు, పతివాడ అప్పలనారాయణ, బండారు బాలాజీ, కర్రోతు నర్సింగ్‌రావు, బొద్దుల నర్సింగ్‌రావు, తూముల బాస్కరరావు, తెంటు లక్ష్మునాయుడు, పడాల అరుణ, కరణం శివరామకృష్ణ, ఎస్.ఎన్.ఎమ్ రాజు, వి.ఎస్.ప్రసాద్, కేటీఆర్, సైలాడ త్రినాద్, కెంగువ దనలక్ష్మి, వేచలపు శ్రీనివాసరావు, ఈగల సత్యారావు యాదవ్, తిరుమలరాజు కిరణ్, కొండపల్లి కొండబాబు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, కౌన్సిలర్లు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ బాధితుల వద్దకే మందులు

విజయనగరం: జిల్లాలో హైరిస్క్ అనుమానిత హెచ్.ఐ.వి. బాధితుల ఎంతకే పరీక్షా నిపుణులను పంపించి వారికి పరీక్షలు నిర్వహించి , కౌన్సిలింగ్ చేసి, అవసరమైన మందులు అందించే దిశగా చర్యలు తీసుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. మంగళవారం ఎ.పి.స్టేట్ ఎయిడ్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో వైడిఓ, ఆర్.ఐ.ఎస్, చైతన్య భారతి స్వచ్ఛంద సంస్థళలు జిల్లా కలెక్టర్‌ను తన చాంబర్‌లో కలిసారు. ఈ సందరభంగా ఆయన మాట్లాడుతూ హైరిస్క్ ఉన్న సెక్స్ వర్కర్లు, వలస గ్రూపులు, ట్రక్కు, ఆరీ డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. హెచ్.ఐ.వి.సోకిన వారు స్వచ్ఛందంగా పరీక్షలు నిర్వహణకు హాజరుకావడానికి సంకోచిస్తారని అటువంటి వారిందరి దగ్గరకు వెళ్ళి పరీక్షలు నిర్వహించి కౌన్సిలింగ్ చేసి మందులు వాడించడం ద్వారా వారిలో మార్పును తీసుకువచ్చి అందరిలో కలిసే విధంగా చైతన్య పర్చాలని సూచించారు. ఎయిడ్స్ అంటువ్యాధికాదని, వారు మామూలు జీవనం గడపవచ్నఇ వారిని చైతన్య వంతులు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాలు ఆవిష్కరించారు. మందులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు నివారణ అధికారి డా.రవికుమార్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు బాలాజీ, ఎస్.గోపాలరావు, కృష్ణ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20న బిసి సంక్షేమ కమిటీ కలెక్టరేట్ ఆడిటోరియంలోనే విజ్ఞప్తుల స్వీకరణ

విజయనగరం : ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ బిసి సంక్షేమ కమిటీ ఈనెల 19, 20 తేదీలలో జిల్లాలో పర్యటిస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరి జవహార్ లాల్ తెలిపారు. 19వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు శ్రీకాకుళం జిల్లా నుండి బయలుదేరి 8.30 గంటలకు విజయనగరం వస్తున్నారు. ప్రభుత్వ అతిధి గృహంలో రాత్రిబస చేస్తారు. 20వ తేదీ ఉదయం 8.30 గంటలకు విజయనగరం శ్రీ పైడితల్లి అమ్మవారి దేవాలయానికి వెళతారు. 8.45 గంటలకు శ్రీపైడితల్లి దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌తో సమావేశమై రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ అమలును పరిశీలిస్తారు. ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో బిసిల ఆర్గనైజేషన్స్ నుండి, ప్రజల అందజేసిన ఫిర్యాదులను స్వీకరిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్ సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో సమావేశమై బిసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ల రోస్టర్‌ను పరిశీలిస్తారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిస్తారు. సాయంత్రం 5 గంటలకు కలెక్టరేట్ సమావేశ భవనంలో వసతిగృహాల అధికారులు, సహాయ వసతి గృహాల అధికారులతో సమావేశమై సమీక్షిస్తారు. 6.30 గంటలకు విజయనగరం నుండి బయలుదేరి విశాఖ వెళతారు.

## 21న రామనారాయణంలో యోగ శిక్షణా శిబిరం

విజయనగరం : ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని 21వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ప్రముఖ యోగ గురువు ఎస్.రవికుమార్ వర్మచే ప్రత్యేక యోగ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం సీతారామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# పరిపక్వతలేని వ్యక్తులు ప్రేమ పేరుతో చెప్పే మాటలు నమ్మవద్దు

### మైనర్లకు నిర్వహించిన కౌన్సిలింగులో జిల్లా ఎస్పీ పాలరాజు



విజయనగరం : జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ మహిళా రక్షక్ బృందాలకు పట్టుబడిన మైనర్ బాలురు, బాలికలకు విజయనగరం జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వయస్సు పరిపక్వత లేని కారణంగా అనేక మంది బాలికలు అభిమానం, ఆకర్షణ, అప్యాయత, స్నేహం, ప్రేమ అనే పదాలకు అర్ధాలకు తెలియక, బాలుర చేతిలో మోసపోతున్నారన్నారు. జిల్లాలో ప్రతీ సంవత్సరం సుమారు 50 కేసులు పోక్సో చట్టం క్రింద నమోదు అవుతున్నాయన్నారు. ఇది చాలా దురదృష్టకరమని, ఇంకనూ, కుటుంబ పరువు, ప్రతిష్టలు, సామాజిక పరిస్థితుల కారణంగా పోలీసుల దృష్టికి రాకుండా అనేక సంఘనలు తెరగమవుతున్నాయన్నారు. ప్రతీ అనుభవానికి ఒక నిర్ధిష్టమైన వయస్సు ఉంటుందని, ఆ వయస్సులో వచ్చే పరిపక్వత కారణంగానే తాము చేస్తున్నది మంచి పనిలేదా చెడ్డ పని అని గుర్తించగలమన్నారు. మహిళలు పరిపక్వత సాధించిన వయస్సులో మాత్రమే ప్రేమంటే ఒక నమ్మకం, ఒక గౌరవం, ఒక బాధ్యత అని గుర్తించగలుగుతామన్నారు. అలా కాకుండా, పరిపక్వత లేని వయస్సులో మనం తీసుకొనే నిర్ణయాలు వలన చాలా మంది బాలికలు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురైన బాలికలు తమ స్నేహితులు లేదా అవకాశం కోసం ఎదురుచూసే ఆకతాయిల ఆదరణను ప్రేమగా భావించి, వారి చెప్పే మాటలను నమ్మి, ప్రలోభాలకు లోనై, చెడు మార్గంలో పయనించి, శారీరక సంబంధాలు ఏర్పరుచుకొని, తమ భవిష్యత్తులను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఇలా చేయడం వలన అనారోగ్యాల పాలవడం, ఆర్ధికంగా చితికి పోవడం, తమ తల్లిదండ్రుల గౌరవానికి ఇబ్బందికరంగా పరిణమిస్తున్నారన్నారు. ఈ కౌన్సిలింగ్‌కు హాజరైన వారందరూ పోలీసులను ఒక అన్నగా, ఒక తండ్రిగా భావించాలని, తమ తప్పులను తెలుసుకొని, మీలాగ చెడు మార్గంలో పయనించే మీ స్నేహితులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఇప్పటి వరకు పట్టుబడిన ఆకతాయిలకు ఇకపై బాధ్యతతో మెలగాలని, లేనట్లుయితే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. మహిళల రక్షణకు చట్టాలు కఠినంగా ఉన్నాయని, ఈ సంవత్సరంలో ఇప్పటికే 28 పోలీసు కేసులలో నిందితులకు 10 సంవత్సలకు పైబడి శిక్షలు పడ్డాయన్నారు. వివిధ పార్కులు, లేౌఅవుట్‌లలోను, నగర శివార్లో సంచరిస్తున్న బాలికలు, బాలురును అదుపులోకితీసుకొని కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న మహిళా రక్షక్ బృందాల కానిస్టేబుళ్ళు కె. శివ శంకర్, కె. మోహనరావు, కె. రాజేనశ్వరరావు, మహిళా కానిస్టేబుళు ళ్ళ కె. నీలిమ, జి. తనూజా, టి.చిట్టమ్మ, మహిళా హెూంగార్డ్సు ఎస్. లీల, ఎస్. శ్రీదేవి, కె.రాజేశ్వరిలను జిల్లా ఎస్పీ పాలరాజు అభినందించి, ప్రశంసా పత్రాలను, నగదు రివార్డులను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఒఎస్‌డి విక్రాంత్‌పాటిల్, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీలు టి. త్రినాధ్, గురుమూర్తి, సైకాలజిస్టు డా.ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ, మహిళా సైకాలిజిస్టు జి. హిమబిందు, కౌన్సిలింగ్ నిపుణులు రజనిలు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## ఓ కుటుంబం కోసం దేశాన్నే జైలుగా మార్చారు

ఏమి జరింగిందో తెలుసుకోవాలని దేశ యువతను కోరుతున్నాను. ఎమర్జెన్సీపై కాంగ్రెస్‌ను విమర్శించేందుకు మేము బ్లాక్‌డేను జరుపుకోవడం లేదు. కానీ ప్రజలందరికీ ఈ విషయం తెలియాలి... అని ప్రధాని పేర్కొన్నారు.

తమ ఉనికి ప్రమాదంలో పడినట్టు గాంధీ కుటుంబం ఎప్పుడు భయపడినా... దేశంలో భయాందోళన నెలకొందనీ, దేశం సంక్షోభంలో పడిందని కేకలు వేస్తుంది. పార్టీలోనే అంతర్గత ప్రజాస్వామ్యం లేనప్పుడు.. ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే అర్హత వారికి లేదు.. అని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించని వాళ్లు రాజ్యాంగాన్ని కాపాడతారని నమ్మవద్దని మోదీ హెచ్చరించారు. మోదీ హయాంలో దేశం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని ఆరోపిస్తున్న ప్రతిపక్షపార్టీల పైనా మోదీ తీవ్ర స్థాయిలో స్పందించారు. గతంలో ఎవరైతే భయాందోళనలకు గురిచేశారో వారే ఇప్పుడు ఆర్‌ఎస్ఎస్ దళితులను చంపుతుందంటూ ప్రచారం చేస్తున్నారు. రాజ్యాంగం ప్రమాదంలో పడిందంటూ వాళ్లే వాదిస్తున్నారు. ఎవరు ఏమి చేశారో చరిత్రకు తెలుసు. భారత రాజ్యాంగం కంటే మాకు ఏదీ ఎక్కువ కాదు... అని మోదీ స్పష్టం చేశారు.

## గంజాయి, మత్తు పదార్ధాలు రవాణా చేసేవారిని కఠినంగా శిక్షించాలి

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. ఇటీవల గంజాయి, మత్తు పదార్ధాల అక్రమ రవాణాపై ప్రభుత్వం దృష్టి సారించి రవాణా చేసేవారు, పండించే వారిపైనా కేసులు నమోదు చేస్తున్నారని, అనేక ఎకరాల్లో పంటను నాశనం చేస్తున్నారని, మరింత దృష్టిపెడితే మాదక ద్రవ్యాల వినియోగం దానంతట అదే తగ్గిపోతుందని అన్నారు. ఎక్సైజ్, రెవెన్యూ, అటవీ పోలీసు శాఖల సమన్వయంతో దీనిని అరికట్టవచ్చునని అన్నారు. అవసరమైన నిబంధనలు అన్నింటా అమలు చేస్తున్నామన్నారు. 2016 2017 సంవత్సరల్లో ఎక్కువ కేసులు నమోదయ్యాయని, సుమారు 30 వేల కిలోల గంజాయిని సీజ్ చేశామని చెప్పారు. కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ బృందాలు వున్నట్లే మాదక ద్రవ్యాల నిరోధక బృందాలు కూడా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ఎక్సైజ్ కమిషనర్ డా. పి. లక్ష్మినృసింహం మాట్లాడుతూ గంజాయి నిరోధించడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. బోర్డర్ చెక్‌పోస్టులలో నిఘా మరింత ముమ్మరం చేయాలన్నారు. అంతర్జాతీయ స్మగ్లర్లను నిరోధించడంలో కేంద్రం సహకారం అవసరమన్నారు. పేదరికంలో వున్న వారు గంజాయిని పెంచడంతో ధనవంతులు కాలేరని, విషయాన్ని వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. విశాఖ మహానగరంలో 10 కోట్ల రూపాయలతో వచ్చే 6 నెలల్లో ఒక లేబొరేటరీని ఏర్పాటు చేయనున్నామని దీనికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సిబ్బందికి అందజేయాలని అన్నారు.

1వ ప్యానెల్ నందు ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కె. వెంకటేశ్వరరావు, జోనల్ డైరెక్టరు ఎస్.కె. సిన్హా, డిప్యూటీ డైరెక్టర డిఆర్ఐ రామకృష్ణ ప్రసంగించారు.

2వ ప్యానెల్ నందు ప్రివెన్షన్ & డిస్ట్రక్షన్ ఆఫ్ గంజాయి ప్లాంటేషన్‌పై రూరల్ ఎస్‌పి. రాహుల్‌దేవ్ శర్మ, డివిజనవ్ అటవీ అధికారి ఐకెవి రాజు, విశాఖపట్నం ఆర్‌డిఓ తేజ్ భరత్, తదితరులు ప్రసంగించారు. 3వ ప్యానల్‌లో డ్రగ్ డిమాండ్ రిడక్షన్ విత్ స్పెషల్ ఫోకస్ ఆన్ గంజా, 4వ ప్యానల్‌లో లీగల్ ఇస్యూస్ అండర్ ఎన్‌డిపిఎస్ ఏక్ట్, 5వ ప్యానెల్‌లో డి అడిక్షన్ సెంటర్‌పై చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ ఎపిడి సునంద, 3 జిల్లాల ఎక్సైజ్ అధికారులు, కళాశాల ప్రిన్సిపాళ్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరైనారు.

# మరింత క్షీణించిన సీఎం రమేశ్, బీటెక్ రవి ఆరోగ్యం



కడప: కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ సాధన లక్ష్యంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్సీ బీటెక్ రవిల ఆరోగ్యం మరింత క్షీణించింది. మంగళవారంతో వారి దీక్ష ఏడో రోజుకు చేరుకుంది. వైద్యులు రమేశ్, రవికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారి ఆరోగ్య పరిస్థితి క్రమంగా క్షీణిస్తోందని.. బీటెక్ రవి ఆరోగ్యం మరింత ఆందోళనకరంగా ఉందని వెల్లడించారు. దీక్ష చేస్తున్నప్పటి నుంచి బీటెక్ రవి 7 కిలోలు, సీఎం రమేశ్ 4 కిలోలు బరువు తగ్గినట్లు చెప్పారు. దీంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఉక్కు ఫ్యాక్టరీ కోసం తమ పోరాటం ఆగబోదని వారన్నారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ కేంద్రం దిగివచ్చి ఏదోఒకటి చెప్పేవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. డాక్టర్లు వచ్చి తమను పరీక్షించారని, బీపీ తగ్గిందని దీక్ష విరమించి.. డాక్టర్ల సూచనలు పాటించాలని అన్నారని రమేష్ చెప్పారు. అయితే ఏదోఒకటి సాధించేవరకు తామ దీక్షకు విరమించేది లేదని, తమ ఆరోగ్యం ఏమైనా పర్వాలేదని, ప్రాణాలను లెక్కచేయమని అన్నారు. తమ దీక్షను విద్యార్థులు అర్థం చేసుకోవాలని, ఈ ఉద్యమాన్ని వారే ముందుకు తీసుకువెళ్లాలని రమేష్ కోరారు. ఢిల్లీ నుంచి కబురు వచ్చే వరకు తమ దీక్ష కొనసాగుతుందన్నారు.

మంగళవారం మంత్రి ఆదినారాయణరెడ్డి, సినీనటుడు శివాజీ, రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ప్రకాశ్‌నాయుడు తదితరులు సీఎం రమేశ్, బీటెక్ రవిలను పరామర్శించి సంఘీభావం తెలిపారు.

## కొనసాగిన అంగన్వాడీలు ఆందోళన

కొయ్యూరు : 14 నెలలుగా జీతాలు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీలు సిడిపిఒ కార్యాలయం వద్ద చేస్తున్న ఆందోళన రెండో రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై.అప్పలనాయుడు, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్.సూరిబాబు 14 నెలలుగా జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. జీతాలు చెల్లించే వరకూ ఆందోళన విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ టీచర్లు పాల్గొన్నారు.

## హామీలు చిత్తశుద్ధితో అమలు చేయండి

### హామీల కమిటీ చైర్మన్ గొల్లపల్లి సూర్యారావు

విజయనగరం: ప్రభుత్వం ఇచ్చిన హామీలు చిత్తశుద్ధితో అమలు చేయాలని హామీల కమిటీ చైర్మన్ గొల్లపల్లి సూర్యారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలక్టర్ సమావేశమందిరంలో జిల్లా అధికారుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈజిల్లా నుండి 7 సమస్యలు వచ్చాయని అందులో రెఎండు పరిష్కరించడం జరిగిందని, బెండి ప్రాజక్టు సంబంధించి అది శ్రీకాకుళం జిల్లాకు బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన నాలుగు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పరిష్కరించిన వాటిలో ఆయుష్ వైద్య కళాశాల ద్వారా ప్రత్యేక శిబిరాలు విజయనగరం జిల్లా ఎజన్సీ ప్రాంతాలలో గిరిజనులచే ఔషదమొక్కల పెంపకం హామీ నెరవేర్చినందున జరిగిందని తెలిపారు. ఎస్.కోట మండలంలో ప్రభుత్వ కళాశాలలో బోధనా సిబ్బంది పూర్తిస్థాయిలో నియమించచినందున ఈ రెండుంటిని ముగించడంజరిగిందని తెలిపారు. మిగిలిన నాలుగులో జిల్లాలో సహకార బ్యాంకుల్లో వ్యవసాయ రంగాల పరపతి సంబంధించి హీమీ, నెల్లిమర్ల మండలం పెదతెమిరి గ్రామంలో ఎస్సీలకు భూమి పునరుద్ధరణకు సంబంధించినది, వెనుకబడిన తరగతుల విద్యార్థుల నూతన వసతి గృహాలకు సొంత భవనాల నిర్మాణం, రాష్ట్రంలో సంగీత కళాశా ఏర్పాటు అంశాలపై ప్రభుత్వంలో, పెండింగ్ ఉండటం వల్ల త్వరితగతిన పై అధికారులతో చర్చించి పరిష్కారాల మార్గాలు కనుక్కోవాలనిచెప్పారు. పెదతెమిరిలో ఎస్.సి వారి భూమికి సంబంధించి కోర్టులో ఉన్నప్పటికీ ఇరువర్గాల వారితో చర్చించి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. ప్రభుత్వ ఇచ్చే ప్రతీ హామీఅధికారులు అమలు చేసి పేద ప్రజలకు మేలు జరిగే విధంగా చూడాలని సూచించారు.

ప్రజాస్వామ్య విలువలువిలువలును కాపాడుకునే విధంగా పేదవారికి ప్రభుత్వ పధకాలు అందేవిధంగా చూడాలని, ఏ కులంలో పేదవారు ఉన్నా పేదవాడేనని వారిని గుర్తించి లబ్ధిచేకూరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# సాక్షర భారత్ కోఆర్డినేటర్లను కొనసాగించాలి

**సిపియం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం**



సాగర్‌నగర్‌: తొలగించిన సాక్షర భారత్ కోఆర్డినేటర్లందరినీ విధుల్లోకి తీసుకోవాలని, వారి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ కార్యదర్శి లోకనాథం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 2000 మందికి పైగా సాక్షర భారత్ సమన్వయకర్తలు ఎనిమిదేళ్ళ నుండి సేవలందిస్తున్నారని అన్నారు. వయోజనులను అక్షరాస్యులుగా మార్చడంలో వారి సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. అలాంటి వారిని ఒక్కసారిగా తొలగించి రోడ్డుమీదకు నెట్టడం అన్యాయమని విచారం వ్యక్తం చేశారు. బాబు వస్తే జాబు వస్తుందని, ఇంటికొక ఉద్యోగం ఇస్తామని ఊకదంపుడు ప్రసంగాలు చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక ఆదర్శ రైతులను తొలగించారని పేర్కొన్నారు. అంతేకాక ఇప్పుడు మరలా సాక్షర భారత్ కోఆర్డినేటర్లను అన్యాయంగా తొలగించారన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని ఎంతో ఆశతో ఓట్లు వేసిన యువతను చంద్రబాబు మోసంచేయడమే కాకుండా ఎన్నో హామీలను తుంగలో తొక్కారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాక్షర భారత్ కోఆర్డినేటర్ల యొక్క సేవలను గుర్తించి వారిని కొనసాగించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు వారు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# దయామూర్తి శ్రీ రాఘవేంద్ర స్వామి

**వేడుకగా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం 40వ వార్షికోత్సవం**



విశాఖ సిటీః రామ్‌నగర్ మెయిన్ రోడ్డు దరి శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం స్థాపించి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ పేజావర అధోక్షజ మఠం ప్రతినిధి కె. పవన్‌కుమార్ ఆచార్య సారథ్యంలో మఠం 40వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ పేజావర అధోక్షజ పీఠాధిపతి జగద్గురు యతికుల చక్రవర్తి శ్రీశ్రీ 1008 శ్రీ విశ్వేశతీర్థ స్వామి వారు హాజరయినారు. అనంతరం ఆయన భక్తులనుద్దేశించి ప్రవచనం చేశారు.

శ్రీ రాఘవేంద్రస్వామి దయామూర్తి అని స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించినట్లయితే శ్రీ రాఘవేంద్రస్వామి దయ, పరిపూర్ణ కటాక్షం ప్రతిభక్తునికి కలుగుతుందన్నారు. మన భారతీయ సనాతన సాంప్రదాయంలో మఠాలకు, ఆలయాలకు ఆధ్యాత్మికంగా ప్రత్యేక స్థానం ఉందన్నారు. పవిత్రతకు చిహ్నంగా ఆలయాలు, మఠాలు విరాజిల్లుతున్నాయని తెలిపారు. వీరితోపాటు విచ్చేసిన శ్రీశ్రీ 1008 శ్రీ విశ్వ ప్రసన్న తీర్థస్వామివారు కూడా ప్రవచనం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పై కార్యక్రమంలో పాల్గొని జగద్గురువుల మంగళశాసనములను పొంది బృందావనంలో వేంచేసియున్న శ్రీ రాఘవేంద్ర స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించి ఆద్యాంతం భక్తి పారవశ్యాన్ని పొందారు. శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం ప్రాంగణంలో గోపూజ, శ్రీరామ విఠల పూజ, భిక్షా, పాదపూజ, తత్వహోమం, అభిషేకములు, ప్రత్యేకపూజలు, రంగపూజ, రథోత్సవం కడువైభవంగా జరిగింది. సన్నిధిలో శ్రీ రాఘవేంద్ర స్వామి వారికి నిర్వహించిన అలంకారం ప్రత్యేకతను సంతరించుకుంది. పరిమళ భజన మండలి మహిళా భక్త బృందం శ్రీ పురంధర దాసువారి సంకీర్తనలను మధురంగా ఆలపించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ పేజావర అధోక్షజ మఠం ప్రతినిధి కె. పవన్ కుమార్ ఆచార్య శ్రీ రాఘవేంద్ర బృందావనం ట్రస్ట్ సభ్యులు ఎ.రాఘవేంద్రరావు, సిహెచ్. ఎం. ప్రాణారావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, మఠం అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలి



విశాఖ సిటీః అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని వైకాపా తూర్పు నియోజకవర్గ కన్వీనర్ వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం గ్రేటర్ విశాఖమునిసిపల్ కార్పొరేషన్ ఇసుకతోట 10వ వార్డు ఇసుక తోట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనక దుర్గమాంబ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు శ్రీనివాస్‌ను భాజాభజంత్రీలుతో స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. వంశీకృష్ణ మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులు అందరికీ వుండాలని, అమ్మ ఆశీస్సులు ఉన్న వారు ఐశ్వర్యవంతులౌతారని చెప్పారు. పూజల అనంతరం వంశీకృష్ణకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మొల్లి అప్పారావు, గొలగాని శ్రీనివాస్, ఆలయ కార్యవర్గం, సభ్యులు బొట్టా శివ, ఒమ్మి పోలరత్నం, దానేష్ రెడ్డి, డొక్కర అప్పారావు, బొట్టా లింగేష్, కనకల ప్రసాద్, పల్లా త్రినాధ్, అప్పలరాజు, రవి, రాజు, నాయుడు, రమణ, కనకల రామారావు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# బ్రాండిక్స్ అందాల పోటీలను తక్షణమే ఆపాలి

- సిఐటియు

విశాఖపట్నం : బ్రాండిక్స్ సౌజన్యంతో జులై5న నిర్వహించబోయే అందాల పోటీలను తక్షణమే ఆపాలని సిఐటియు గ్రేటర్ విశాఖనగర కమిటీ డిమాండ్ చేస్తున్నది. మహిళల్లో సంతోషాన్ని నింపడం కోసం ఈ పోటీలను ప్రోత్సహిస్తున్నామని బ్రాండిక్స్ యాజమాన్యం ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నది. బ్రాండిక్స్‌లో 16వేల మంది మహిళలు పనిచేస్తున్నారని, వారికి కనీసవేతనం క్రింద 4,300రూ॥లు, ప్రత్యేక అలవెన్సు క్రింద 1500రూ॥లు మాత్రమే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. 5,800 రూ॥లతో మహిళల్లో సంతోషం ఏవిధంగా వస్తుంతో చెప్పాలన్నారు. చట్ట ప్రకారం అంతర్జాతీయస్థాయి గల బ్రాండిక్స్‌లో తక్కువ వేతనాలు ఉండటం చట్టవ్యతిరేకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేతనాల గురించి కనీసం పట్టించుకోకుండా యాజమాన్యానికి కొమ్ముకాస్తుందన్నారు. ఏ చట్ట ప్రకారం చూసిన, బ్రాండిక్స్ లాభాలను దృష్టిలో పెట్టుకున్న, ఎస్ఇజెడ్‌కి ఇస్తున్న పన్నుల రాయితీలను దృష్టిలో పెట్టుకున్న కనీసవేతనం 18వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేసారు.

మహిళల సంతోషం గురించి మాట్లాడే నైతిక హక్కు బ్రాండిక్స్ యాజమాన్యానికి లేదన్నారు. తక్షణం ఈ అందాల పోటీలను ఆపాలని డిమాండ్ చేసారు.

# పారిశుధ్యాన్ని అంకితభావం, విద్యుక్తధర్మాంగా నిర్వహించాలి

- అన్ని ప్రధాన రహదారులు, ఐ.ఎఫ్.ఆర్ రహదారులు ప్రత్యేకంగా నిర్వహించాలి
- రోడ్ మార్జిన్లలో ఫ్యాచ్ వర్క్ నిర్వహించండి
- బెర్మ్‌ల వద్ద ఇసుక పేరుకు పోకుండా పారిశుధ్యం
- నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి - పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేకత లేదు
- డ్రైయిన్స్ పైపలకలు వేయండి - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : పారిశుధ్యాన్ని అంకిత భావంతో విద్యుక్తధర్మంగా నిర్వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం, రోడ్-వై.యం.సి.ఏ ప్రాంతాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని ప్రధాన రహదారులను, ఐ.ఎఫ్.ఆర్ రహదారులను, బెర్మ్‌లను ఇసుకలేకుండా మరింత పరిశుభ్రంగా నిర్వహించాలని సూచించారు. రోడ్ మార్జిన్లలో ఫ్యాచ్‌లను సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. రహదారుల పైకి మురుగు నీరు రాకుండా, నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ సూపర్‌వైజర్‌లు పారిశుధ్య కార్మికులను పరిశుభ్రత విషయంలో సరైన సూచనలు ఇవ్వడం లేదని అవసరమైతే వార్డు సమావేశాలు నిర్వహించాలని కోరారు. పారిశుధ్యంలో లోపాలున్నాయని అభిప్రాయపడ్డారు. డ్రెయిన్స్ పై పలకలు వేయాలని పేర్కొన్నారు. వై.యం.సి.ఏ వద్ద మురుగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, రోడ్డు పైకి వస్తున్నందున కాలువలు, డ్రెయిన్లను మరింత పరిశుభ్రపరచాలని ఆదేశించారు. కమిషనర్ తానే సూపర్ వైజర్‌గా డ్రెయిన్ క్లియరెన్స్, రోడ్డు స్వీపింగ్‌ను పర్యవేక్షించారు. పారిశుధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం, నిర్లిప్తత వహిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ మేస్త్రీల పనితీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు. వారిద్దరిని బదిలీ చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, పుట్‌పాత్‌లపై నిర్వహిస్తున్న షాపులలో చెత్త బుట్టలు ఉండేలా చూడాలని పేర్కొన్నారు. నూతనంగా ఎటువంటి తోపుడు బళ్ళు ఏర్పాటుకాకుండా చూడాలని ఏసిపి నాయుడును ఆదేశించారు.

అనంతరం వై.యం.సి.ఏ వద్ద కాలువలలో మురుగు పేరుకు పోవడం, డస్ట్‌బిన్ల చుట్టూ చెత్త ఉండడం, గ్రేటింగ్ ఉన్నా మురుగు ప్రవహించక పోవడంతో కమిషనర్ తానే దగ్గర ఉండి పారిశుధ్యం, కాలువల పూడికతీత పర్యవేక్షించారు.

పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, ఏసిపి నాయుడు, డి.ఇ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జివియంసి పరిధిలో అందరికి మంచినీటి కోళాయిలు

*- అమృత్, 24-7 నీటి సరఫరాపై సమీక్షా సమావేశం*
*- మంచి నీటి కోళాయి పొందే విధానాన్ని తెలియజేయండి*
*- వారం రోజులు గడువు ఇవ్వండి*
*-స్వచ్ఛందంగా లేదా వాయిదా పద్ధతిలో చెల్లించవచ్చు*
*- కమిషనర్ హరినారాయణన్*



విశాఖపట్నం : జివియంసి పరిధిలో అందరికి మంచి నీటి కోళాయి కనెక్షన్లు అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. తన ఛాంబర్‌లో అమృత్, 24శ7నీటి సరఫరా (ఏడిబి) ప్రాజెక్టులపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత్, ఏడిబి ప్రాజెక్టు పనులను నిర్దేశించిన కాలపరిమితిలో పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. రూ.500 లోపు ఆస్తిపన్ను చెల్లించేవారు మంచి నీటి కొళాయికి దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి నోటీసులు జారీచేసి వారం రోజులు గడువు ఇవ్వాలని ఆదేశించారు. స్వచ్ఛందంగా లేదా వాయిదా పద్ధతిలో కొళాయి కనెక్షన్‌కు చెల్లించవచ్చునని తెలిపారు.

అనంతరం అమృత్, ఏడిబి పనులపై వివరాలు అడిగి తెలుసుకొన్నారు.

సమావేశంలో చీఫ్ ఇంజనీరు ఎన్.దుర్గాప్రసాద్, అదనపు కమిషనర్ (ప్రాజెక్టులు) టి.సకలారెడ్డి, యస్.ఇలు వెంకటేశ్వరరావు, పల్లంరాజు, ఇ.ఇ రాంమ్మోహన్, ఎన్.సి.సి సంస్థ ప్రతినిధులు జయశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే రవణాశాఖ లక్ష్యం

**- జర్నలిస్టులకు ఎల్.ఎల్.ఆర్.ల జారీ**

**- ఉత్సాహంగా సాగుతున్న డ్రైవింగ్ లైసెన్స్ మేళా**




విశాఖపట్నం : ప్రజలకు మెరుగైన సేవలందించడమే రవాణాశాఖ లక్ష్యమని ఆ సంస్థ డిప్యూటీ ఉప కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వరరావు అన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ ఏర్పాటుచేసిన డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో భాగంగా 2వ రోజు అయిన మంగళవారం పలువురి జర్నలిస్టులకు, వారి కుటుంబసభ్యులకు ఎల్.ఎల్.ఆర్.లు అందజేశారు. ఈ సందర్భంగా డి.టిసి. మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రతిఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలన్నారు. అందువల్లే ప్రజలకు మరింత చేరువయ్యేందుకు రవాణాశాఖ ఇటీవల కాలంలో గ్రామీణప్రాంతాల్లోనూ పెద్దఎత్తున లైసెన్సు మేళాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారంరోజుల పాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగించామన్నారు. ప్రతివాహనదారుడు లైసెన్స్ కలిగివుండాలన్నదే తమశాఖ లక్ష్యమన్నారు. రాష్ట్రమంతా ప్రస్తుతం డ్రైవింగ్ లైసెన్సు మేళా నిర్వహిస్తూ ప్రజల్లో ప్రమాదాల నివారణకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జర్నలిస్టులు డ్రైవింగ్ మేళా ఏర్పాటుచేసుకోవడం అభినందనీయమన్నారు.

త్వరలోనే ఇప్పుడు ఎల్.ఎల్.ఆర్.లు తీసుకున్నవారికి శాశ్వతలైసెన్సులు మంజూరుచేస్తామన్నారు. వి.జె.ఎఫ్. అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ నిరంతరం సమాజభివృద్ధికోసం పాటుతున్న జర్నలిస్టులకు ఇటువంటి మేళాలు ఉపకరిస్తాయన్నారు. రేషనుకార్డు, ఆధార్, పాసుపోర్టు మేళాలు విజయవంతంగా నిర్వహించుకున్నామని ఇప్పుడు మూడురోజుల పాటు డ్రైవింగ్ లైసెన్సు మేళా ఏర్పాటుచేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి., అనకాపల్లి ఆర్.టి.ఓ. ఖాన్ చేతులమీదుగా పలువురి జర్నలిస్టులకు వారి కుటుంబసభ్యులకు ఎల్.ఎల్.ఆర్.లు అందజేశారు. రవణాశాఖ అధికారులు గణేశ్‌రెడ్డి, మూర్తి, ఇతర ఉన్నతాధికారులు మిలినీయం సాఫ్ట్‌వేర్ అధినేత గాదె శ్రీధర్‌రెడ్డి, వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజుపట్నాయక్, కోశాధికారి పి.ఎన్. మూర్తి కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరరావు, వరలక్ష్మి, ఎం.ఎస్.ఆర్. ప్రసాద్ తదితర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# రూ.211.58 కోట్లతో 147 పిఎంజిఎస్‌వై పనులు

**జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం: ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ఫేజ్-2 కింద రూ.211.58 కోట్ల అంచనా వ్యయంతో జిల్లాకు మంజూరు చేయబడిన 147 రోడ్ల నిర్మాణ పనుల ప్రక్రియను వేగ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పంచాయితీరాజ్‌శాఖ ఇంజనీర్లను, అటవీశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయితీరాజ్ శాఖ ఇంజనీర్లు, అటవీశాఖ అధికారులతో ఆయన సమావేశమై భూసేకరణ, అటవీ క్లియరెన్సులు, టెండర్ల ఖరారు. రోడ్ల నిర్మాణ పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పనులకు సంబంధించి టెండర్ల ఖరారు ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టాలని ఆదేశించారు. ఏడు పనులకు రానున్న 15రోజుల్లో క్లీరెన్సులను పొందేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లోనున్న 24 పనులను సాధ్యమైనంత త్వరగా గ్రౌండ్ చేసేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పిఎంజిఎస్‌వై పనుల నిర్వహణకు కేంద్రం రూ.15కోట్లు జిల్లాకు మంజూరు చేసిందని, ఈ నిధులతో సంబంధిత పనులను వేగవంతం చేసి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు రాహుల్‌పాండే, డిఎస్ఓలు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య విప్లవ ప్రసాద్ స్మాకర బహుమతి ఏర్పాటు

**వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్గానిక్ కెమిస్ట్రీ పూర్వ ఆచార్యులు, మాజీ రెక్టార్ ఆచార్య యు.విప్లవ ప్రసాద్ స్మారక బహుమతిని ఏర్పాటు చేయాలని ఆయన కుటుంబ సభ్యులు వర్సిటీకి రూ 1.5 లక్షలు నిధులను అందజేశారు. ఆచార్య విప్లవ ప్రసాద్ భార్య యు.కమల ప్రసాద్, కుటుంబ సభ్యులు ఈ నిధులను సమకూర్చారు. ఎమ్మెస్సీ(ఫుడ్, డ్రగ్స్, వాటర్ అనాలసిస్) విభాగంలో ఎమ్మెస్సీ కోర్సులో ప్రథములుగా నిలచిన విద్యార్థికి స్నాతకోత్సవంలో ఆచార్య యు.విప్లవ ప్రసాద్ స్మారక ప్రైజ్‌ను అందించాలని ఆయన కుటుంబ సభ్యులు వర్సిటీని కోరారు. దీనికి అవసరమైన నిధులను వర్సిటీ విశ్రాంత ఆచార్యులు ఏ.వి ప్రసాద రావు బుధవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావుకు అందజేశారు.

# ఘనంగా అప్పన్న సోదరీ శ్రీ శ్రీ శ్రీ బంగారుతల్లి అమ్మవారి పండగ మహోత్సవం



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి సోదరిలలో వక రైనా శ్రీ శ్రీ శ్రీ బంగారుతల్లి పండుగమహోత్సవం మంగళవారం ఘనం గా జరిగింది వేకువజామునుంచి మహిళా భక్తులు అమ్మవారి కి పసుపు కుంకుమలు చీర జాకెట్లు సమర్పించడానికి బారులు తీరారు భక్తుల కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భక్తులకు భారీ ఏర్పాట్లు చేశారు భక్తులకు దేవస్థానం తరపున ప్రసాదం పంపిణి చేపట్టారు పండగ పురస్కరించుకుని తోలేలురోజున సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు మంగళ వారం సాయంత్రం అమ్మవారిని సదఖం పట్టు నుండి అనుపుమహోత్సవం ప్రారంభవం అవగా భారీఎత్తున మహిళా మరియు సామన్య భక్తులు పాల్గొనగా అమ్మవారి కి భక్తులు ఫల పుష్పాలు సమర్పించారు అనంతరం అమ్మవారి అనుపు మ త్సవం గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద గల బంగారుతల్లి గుడికి ఘటాలను చేర్చగా అణుపుమహోత్సవం ముగిసింది.

RELIANCE HOME FINANCE
RELIANCE HOME FINANCE LIMITED
బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఆదిత్య కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌గా పిలువబడు ఋణగ్రహీతలు మరియు సహ ఋణ గ్రహీతలు మిస్టర్. సత్యనారాయణ తోట, పిల్లేశ్వరరావు చెమిటి రిలియన్స్ హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుంచి రూ. 25,00,00,000/- (ఇరవై ఐదు కోట్ల రూపాయలు మాత్రమే) ఋణం పొందియున్నారు. అలాగే 'ఐకానిక్ టవర్స్''గా పిలువబడే ప్రాజెక్టుకు సంబంధించి భవిష్యత్తులో అందుకొనే మొత్తము మరీ ముఖ్యంగా షెడ్యూలు-1 పేర్కొన, శాఖా లోను ఒప్పందం తేది 31/01/2016నకు సంబంధించి వాటితో సహా ఆస్తిని తనాఖా పెట్టియున్నారు.
అందరూ ప్రతిపాదిత కొనుగోలుదార్లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలుపునది ఏమనగా పేర్కొనబడిన ఆస్తి/ప్రాజెక్టుకు సంబంధించి కొనుగోలు, బహుమతి, లీజు, వారసత్వం, ఎక్స్ఛేంజ్, తనాఖా, చార్జి, తాత్కాలిక హక్కు, ట్రస్టు, స్వాదీనం, అనుబాగు హక్కులు, అటాచ్‌మెంట్ లేదా వేరే రూపంలో గాని లావాదేవీలు జరపరాదని అలా చేసినచో అట్టి కొనుగోలు, బహుమతి, లీజు, వారసత్వం, ఎక్స్ఛేంజ్, తనాఖా, చార్జి, తాత్కాలిక హక్కు, ట్రస్టు, స్వాదీనం, అనుభోగ హక్కులు, అటాచ్‌మెంట్ లేదా వేరే రూపంలో లావాదేవీలు శూన్యముగా పరిగణించి వాటితో సంస్థకు ఎట్టి సంబంధం ఉండదని తెలుపడమైనది.
షెడ్యూలు-1
సర్వే నెం. 373/2 భాగము, 373/2, 373/3 & 374/1, కాపులుప్పాడ, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం, వైజాగ్-531163 లోని ఆదిత్య కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ద్వారా అభివృద్ధి చేయబడుతున్న ''ఐకానిక్ టవర్స్''గా పిలువబడు ప్రాజెక్టు దాని యొక్క యూనిట్లు/షాపులు/ఫ్లాట్‌లు సహా ప్రతి అణువణువు.

స్థలం: వైజాగ్
తేది: 27/06/2018

రిలియన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్,
రిలియన్స్ సెంటర్, 6వ అంతస్తు,
దక్షిణ భాగం, డబ్ల్యూ/ఇ.హైవే ఆఫీసు,
శాంతాక్రజ్(ఇ), ముంబాయి 400055

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353. 2569004

## అప్పన్నను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ హామీల కమిటీ సభ్యులు



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మినరసింహస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ హామీల కమిటీ బృందం మంగళవారం ఉదయం అప్పన్నను దర్శించుకున్నారు ముందుగా కమిటీ చైర్మన్ ఎం ఎల్ ఏ గొల్లపల్లి సుర్యారావు మిగతా సభ్యుల బృందానికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలోకి తోడ్కొని వెళ్ళగా అంతరాలయంలో ప్రత్యేక పూజలు జరిపి అనంతరం కప్ప స్థంభం ఆలింగనం చేసుకోగా బేడామండపంలో అర్చకస్వాములు వారికి అశీర్వచనం పలకగా ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ వారికి తీర్థప్రసాదములు అందజేశారు అనంతరం వీరు సింహగిరిపై జరుగుతున్న వివిద అభివృద్ది పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా ఐ ఏ ఎస్ ట్రైనీ మెంబెర్స్ కూడా పాల్గొన్నారు.



## మద్దిలపేటలో బంగారం చోరి

భీమునిపట్నం : భీమిలి మండలం శినగనబంధ పంచాయతీ మద్దిలపేట గ్రామం లో నివసిస్తున్న మద్దిల లక్ష్మి ఇంటిలో సుమారు నాలుగున్నర తులాల బంగారం చోరి అయింది. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం రాత్రి ఉక్క పోత కారణంగా ఆరు బయట నిద్రించే సమయములో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చోరిచేసారని ఆమె పోలీసులకు పిర్యాదు చేసింది.వెంటనే క్రైమ్ సి.ఐ ఈశ్వరరావు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## హోదాకై మరో స్వాతంత్ర పోరాట అవసరం



పాదయాత్రకు స్వాగతం

నర్సీపట్నం : అల్లూరి స్ఫూర్తితో యువత విద్యార్థులు కలిపి 160కిలో మీటర్ల మహా పాదయాత్ర మంగళవారం నర్సీపట్నం చేరుకుంది. విద్యార్థులు, యువత వివిధ ప్రజాసంఘాలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక హోదా, రైల్వేజోన్, ఉద్యోగాలు భర్తీ డిమాండ్లతో కేడిపేట అల్లూరి పార్కు నుండి అల్లూరి జయంతి జులై 4న ఆటికి పాండ్రంగి చేరుకుంటుంది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు జి.రామన్న రాష్ట్రం విడిపోయిన తర్వాత యువతకు విద్యార్థులకే తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ సభలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.వి.శ్రీనివాసరావు, రాజు, సోమునాయుడు, ఎస్ఎఫ్ఐ నాయకులు రమణ, ఎస్.వి.నాయుడు, ఎల్.జె.నాయుడు, నర్సయ్య, మహేష్, స్థానిక నాయకులు ఆర్.ఎ.నాయుడు, దొర పాల్గొన్నారు.

## నేతల మరిణియ్య కుటుంబాన్ని ఆదుకోవాలి



నాతవరం : నాతవరం మండలంలో గల నాతవరం గ్రామం కాపురస్తులు నేతల మరిణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఎటువంటి సహకారం అందించకపోవడం అన్యాయమని సిపిఐ మండల కార్యదర్శి డొక్కా అజయ్‌బాబు ప్రభుత్వాన్ని దుయ్య బట్టారు. మంగళవారం మరిణయ్య కుటుంబాన్ని పరామర్శించారు. గత ఏడాది ఫిబ్రవరి 8న మరిణయ్య కుటుంబానికి ప్రమాదం జరిగిందన్నారు. దీంతో మరిణియ్యకు పూర్తిగా కాళ్లు వెలిగి పోయాయన్నారు. చేయి విరిగి దుమ్ము బయటకు వచ్చిందన్నారు. అలాగే అతని మనుమరాళ్లు అయిన నేతల మనోహరి అనే అమ్మాయికి కాళ్లు విరిగిపోయిందన్నారు. మరిణయ్య ఇప్పటికీ కోలుకోలేదన్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రమాదానికి కారణమైన వారిని అరెస్టు చేసి మరిణియ్య ఆదుకోవాలని కోరారు.

## వైకాపా నాయకులు టీడీపీ మంత్రిపై బురద జల్లడం తగదు



భీమునిపట్నం : వైకాపా నాయకులు టీడీపీ మంత్రి పైన బురద జల్లడం తగదని భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. స్థానిక గంటా కార్యాలయంలో నూకరాజు ఆధ్వ ర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ సాక్షి పేపర్ లో మంత్రి గురించి నిందారోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తగరపువలస లో బస్ కాంప్లెక్స్ కట్టాలనీ ఉద్దేశ్యంతో శంఖుస్థాపన చేసినట్లు తెలిపారు. విలాసవంతమైన జీవితాలు గడిపిన మీరా మాపై బురద జల్లుతున్నారనీ ప్రశ్నించారు.

ఉపాధ్యక్షులు పెంటపిల్లి యోగీశ్వర్రావు మాట్లాడుతూ 1987 నుంచి పార్టీ కార్యకర్తగా అనేక సేవలందించి, మున్సిపల్ కౌన్సిలర్ గా,అధికార ప్రతినిధిగా, ఫ్లోర్ లీడర్‌గా, ప్రస్తుతం డివిజన్ అధ్యక్షులుగా సేవలందించిన గంటానూకరాజు ను విమర్శిస్తే ఖబడ్దార్ అని అన్నారు. నూకరాజు నిజాయితీ గా నిరంతరం పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తున్న వ్యక్తని తెలిపారు. ఇంకా మంత్రి పై ఇలాంటి నిందారోపణలు చేస్తే ఇంటి ముందు ధర్నా చేయడం ఖాయమని అన్నారు.

ఇంకా ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మారోజు సంజీవ్ కుమార్, కనకల అప్పలనాయుడు, జి.పోలిరాజు, కొక్కరి అప్పన్న, దాసరి వెంకటేష్, డొకర సన్యాసప్పడు, రాజాగిరి రమణ, గాడు ఆనంద్ , సి.హెచ్. సాయి జై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీచ్‌రోడ్డులో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం




విశాఖపట్నం : బీచ్‌రోడ్‌లోని ఎంపీ కార్యాలయ ప్రాంగణంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని మంగళవారం బీజేపీ నగర అధ్యక్షులు ఎం.నాగేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు ఎమర్జెన్సీ సందర్భంలో ప్రజాస్వామ్య పునరుద్దన కోసం చేసిన పోరాటాన్ని వివరించారు. సత్యరావు మాస్టర్ మాట్లాడుతూ అడాల్ఫ్ హిట్లర్ 1935లో జర్మనీ లో ఎమర్జెన్సీ ప్రకటించినట్లే ఇందిరా గాంధీ భారతదేశం లో ఎమర్జెన్సీ ప్రకటించారని కానీ భారత్‌దేశంలో జరిగిన ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమం వల్ల దేశం నిరంకుశత్వ పాలనలోకి వెళ్లకుండా అప్పటి ఉద్యమకారులు, ప్రజలు నిరోధించారని తెలిపారు. ముఖ్య అతిధిగా హాజరైన విశాఖపట్నం ఎంపీ డాక్టర్ కంభంపాటి హరిబాబుమాట్లాడుతూ 1971 బాంగ్లాదేశ్ విమోచనతో శక్తి మంతమైన నాయకురాలుగా ఎదిగిన ఇందిరా గాంధీ 1975 లో ఎమర్జెన్సీ విధించటానికి దారి తీసిన పరిస్థితులను వివరించారు. లోక నాయక్ జయప్రకాశ్ నారాయణ్ సంపూర్ణ క్రాంతి ఉద్యమం, ఇందిరా గాంధీ ఎన్నిక రద్దు, విద్యార్థుల ఉద్యమం, జయప్రకాశ్ నారాయణ విజయవాడ పర్యటన, అత్యవసర పరిస్థితి విధింపు తదితర విషయాలు వివరించారు. అలాగే ఎమర్జెన్సీ కాలం లో కొన్ని వ్యవస్థలు సక్రమంగా నడిచినట్లు జరిగిన ప్రచారాన్ని , అరెస్ట్ అయి జైలు లో ఉన్నపుడు కల్పించిన వసతులు, ఎమర్జెన్సీ ఎత్తివేయటానికి కారణమైన ఇంటలిజెన్స్ రిపోర్ట్ గూర్చి, జనతా పార్టీ ఆవిర్భావం, ఎన్నికలలో గెలుపు తదితర విషయాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పూర్వ రాష్ట్రాధ్యక్షులు, మాజీ ఎంఎల్ సి పి.వి.చలపతిరావు, బీజేపీ శాసన సభ పక్షనేత, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ప్రొఫెసర్ ప్రసాద్, విశ్వేశ్వరయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బిరామిరెడ్డి, నరేంద్ర ప్రకాష్, పి.వి నారాయణ రావు , మల్ల వెంకటరావు, ఎస్‌విఎన్. ప్రకాష్ రెడ్డి, లక్ష్మి నారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు అప్పల కొండ, కేశవ కాంత్, నగర పదాధి కారులు, డివిజన్ అధ్య క్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపులో అపశృతి

**- ఆక్రమణలు తొలగిస్తుండగా గోడ కూలీ జీవీఎంసీ మజ్దూర్ మృతి**

**- ఘటనా స్థలంను పరిశీలించిన ఉత్తరనియోజక వర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు**



కంచరపాలెం : అక్రమ నిర్మాణాల తొలగింపులో అపశృతి చోటు చేసుకుంది. జీవీఎంసీ జోన్ -4 టౌన్ ప్లానింగ్ అధికారులు ఆక్రమణలు తొలగిస్తుండగా గోడ కూలీ జీవీఎంసీ మజ్దూర్ ఎం. అప్పలమూర్తి (46) మృతి చెందిన ఘటన జీవీఎంసీ 34 వ వార్డు పరిది లక్ష్మీ నారాయణపురం వద్ద చోటు చేసుకుంది. ప్రమాదానికి సంబందించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.34వ వార్డు లక్ష్మీ నారాయణపురం వద్ద గెడ్డకు ఆను కొని ఉన్న ప్రభుత్వ స్థలంలో ఓవ్యక్తి అక్రమ నిర్మాణం చేపడుతున్నాడన్న సమాచారం మేరకు మంగళవారం 12 గంటల సమయంలో జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ తనిఖీ సిబ్బంది ఆక్రమణ నిర్మాణ తొల గింపు చర్యలు చేపట్టారు. ఈక్రమంలో నిర్మాణ గోడ ఒక్క సారిగా అప్పలమూర్తి పడి తలకు తీవ్ర గాయాలు కావడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న



ఉత్తరనియోజక వర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతిని కుటుంబీకులకు ఓదార్చే ప్రయత్నం చేసిన ఆయన ప్రమాదం గురించి జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్.రమణమూర్తి ని అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుం బానికి అన్నివిధాలుగా సహయం అందేవిధంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కాగా మృతుడు అప్పలమూర్తి భార్య ఎం.అరుణ గృహిణి డిగ్రీ పూర్తి చేసిన కుమారుడు వీర ధనుంజయ, ఐటిఐ చదువుతున్న రెండవ కుమారుడు జయ నందకిశోర్ వున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న నాల్గొవ పట్టణ పోలీసులు ప్రమాద స్థలానికి చేరు కొని స్థానికుల వద్ద వివరాలు సేకరించి మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం కెజిహెచ్ కు తరలించారు. కేసును సిఐ తిరుమలరావు ఆధ్వర్యంలో ఎస్ఐ పి.శివ దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపడం ద్వారా గంజాయికి చెక్

**- కళాశాలల్లో విద్యార్థులను డ్రగ్స్‌కు వ్యతిరేకంగా చైతన్యం చేయాలి**

**- రాష్ట్ర ఎక్సైజ్‌శాఖా మంత్రి కె.యస్.జవహర్**



విశాఖపట్నం: గంజాయి పంటను పండించే రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపడం ద్వారా వారిని అక్రమ మార్గాల నుండి సక్రమ మార్గాలలోకి మార్చవచ్చునని ఎక్సైజ్‌శాఖామంత్రి కె.యస్.జవహర్ తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ముగింపు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాధితుల పట్ల బాధ్యతలతో వ్యవహరించిన వారే గొప్పవారని అన్నారు. విశాఖపట్నంలో గత ఏడాది 3400 ఎకరాల్లో గంజాయి తోటలను ధ్వంసం చేయడం పట్ల మంత్రి విశాఖపట్నం అధికారులను అభినందించారు. విద్యార్థులకు సామాజిక బాధ్యత, డ్రగ్స్‌పై అవగాహన కలిగించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో టాస్క్‌ఫోర్స్ బాగా పనిచేస్తుందని, గంజాయి సాగును తగ్గించడానికి, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి మళ్లించేలా ఎక్సైజ్, అటవీ, పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంగా పనిచేయాలన్నారు.

ఈ సమావేశంలో సిఐడి అదనపు డిజిపి అమిత్‌గార్గ్, ఎక్సైజ్ కమిషనర్ డా.పి.లక్ష్మీనరసింహం, రాహుల్‌పాండే, కె.వెంకటేశ్వర రావు, ఎస్‌పి రాహుల్‌దేవ్‌శర్మ, ఎసిపి డా.ఫకీరప్ప, 3 జిల్లాలకు చెందిన ఎక్సైజ్ అధికారులు హాజరైనారు. కార్యక్రమానంతరం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మెమెంటోలను అందజేశారు.

## అనుమానస్పదంగా వ్యక్తి మృతి



భీమునిపట్నం : అనుమాన స్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన భీమిలి మండలం చిన నాగమయ్య పాలెం లో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం కుటుభం లో మన స్పర్ధలు కారణంగా కేశం చిన ఎర్రయ్య (38) ఇంటిలో ఫ్యాన్ ఉక్కు కి చీరతో ఉరి వేసుకొని మృతి చెందాడు ఇతనకి బార్య ఇద్దరు కుమారులు, ఒక కుమారుడు వున్నారు. కొద్ది రోజులు గా గొడవలు పడు తున్నారు ఈ నేపద్యం రెండు రోజులు క్రితం బార్య పుట్టింటికి వెళ్లి పోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు ఈ రోజు ఉదయం అటువైపు వెళ్ళిన అతని అన్న కేశం నడిపి ఎర్రయ్య,స్థానికులు, ఇంటిలో నుంచి దుర్వాసన రావడం తో పోలీసులకు తెలియ పర్చారు. దాంతో సి.ఐ బాలసూర్యారావు, ఎస్.ఐ.వాసు నాయుడు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అయితే చిన ఎర్రయ్య ముఖంపై గాయాలు ఉండడంతో హత్యా లేక ప్రమా దమా అని తెలియరాలేదు. అనుమానస్పదంగా మృతి చెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు పంచనామా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విత్తనాల పంపిణీ ప్రారంభం

భీమునిపట్నం : భీమిలి మండలం లోని రైతులకు సాంబా మసూరి,సోనామసూరి , ఆర్ జేఎల్ -2537,ఎంటి యూ 1001 విత్తనాలు పంపిణి కి సిద్దంగా వున్నాయని ఏవో చావా సంధ్యా రత్న ప్రభ తెలిపారు. ఎంపిపి యరబాల.క్రిష్ణవేణి విత్తనాల పంపిణి ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో జెడ్పిటిసి సరగడ అప్పారావు, ఎంపీ హెచ్ఈఓ సి,హెచ్ శ్రీనివాస్, ఏఈఓఆర్ సింహాచలం ,రైతులు పాల్గొన్నారు.

### ఎం.వి.వి.సత్యనారాయణకి అభినందనలు తెలియజేసిన వై.యస్.ఆర్.యస్.యు



విశాఖపట్నం : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంటరీ సమన్వయకర్తగా నియమితులైన మల్లమూడి వీర వెంకట సత్యనారాయణ(ఎం.వి.వి) వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో వారి ఆఫీస్ దగ్గరకు వెళ్ళి అభినందనలు తెలియ జేయడం జరిగింది. విద్యార్థులు పార్టీకి అండగా ఉంటామని విశాఖపట్నంలో ఎం.పి.,ఎం.ఎల్.ఏ.లను గెలిపిం చుటకు శాయిశక్తులా కృషిచేస్తామని, జిల్లాలో వై.యస్.ఆర్.సి.పి. జెండాని ఎగరవేస్తామని వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శి బి.మోహన్‌బాబు, ఆర్.ప్రభాకర్ నాయుడు, విద్యార్థి నాయకులు యస్.కుమార్ స్వామి, పి.కళ్యాణ్, గరికిన వెంకట్, రాజ్‌కుమార్, ప్రసాద్, లీలాకృష్ణా, అనీల్ సూర్య, కోటి ప్రసన్న మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లరాయి క్వారీని నిలుపుదల చేయాలి



మాట్లాడుతున్న గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూరిబాబు

కొయ్యూరు : హుకుంపేట మండలం గూడలో నిబంధనలకు విరుద్ధంగా అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీని నిలుపుదల చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సరుమూర్తి సూరిబాబు హెచ్చరించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ క్వారీని నిలుపుదల చేయాలంటూ వారం రోజులుగా గ్రామస్థులు ధర్నా చేస్తునప్పటికీ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ క్వారీ తవ్వకం వలన పచ్చని అటవీ పాడవటంతో పాటు తాగునీటికి కూడా ఇబ్బంది ఎదురౌతుందని గ్రామస్థులు మొరపెట్టుకొంటున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. స్థానిక పీసా కమిటీ ఆమోదం గానీ, గ్రామస్థులు ఆమోదం గానీ లేకుండా క్వారీని నిర్వహించడం ప్రజావ్యతిరేక మన్నారు. వెంటనే క్వారీని నిలుపుదల చేయకపోతే దీనిపై గిరిజన సంఘం ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

## రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం

రావికమతం : మండలంలోని మరుపాక పంచాయతీ శివారు గొల్లలపాలెం గ్రామంలో సిసి రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉండటంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలోని కర్నంవాని వీధిలో ఏడాది క్రితం సిమెంట్ రోడ్డు నిర్మించారు. విద్యుత్ స్తంభం ఉంది. స్తంభాన్ని పక్క జరిపి పనులు చేయాలని స్థానికులు పంచాయతీ పాలకులను, విద్యుత్‌శాఖ అధికారులను కోరారు. స్తంభం పక్కకు జరపాలంటే షిఫ్టింగ్ ఫీజ్ కట్టాలని, లేకపోతే పక్కకు జరపలేదని విద్యుత్‌శాఖ అధికారులు స్పష్టం చేశారు. తాము నిధులు ఇవ్వలేమని పంచాయతీ వారు వదిలేశారు. దీంతో స్తంభంలో మధ్యలో ఉంటుండగానే రోడ్డు వేశారు. దీంతో వాహనాలు వచ్చేందుకు ఇబ్బంది ఎదురవుతుంది. రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా లేనప్పుడు పాదచారులు స్తంభాన్ని ఢీకొని గాయాలపాలవుతున్నారు. తక్షణమే పాలకులు, అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### 4న గ్రంథాలయంలో మండల స్థాయి పోటీలు

రోలుగుంట : మండలం లోని రోలుగుంట శాఖా గ్రంథాలయంలో వేసవి తరగతుల్లో పాల్గన్న విద్యార్థినీ విద్యార్థులకు జులై 4న మండలస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్టు ఆర్.వరహామణి తెలిపారు.

RAMANUJAN & RAMAN
Dwarakanagar- Gopalapatnam-Sujathanagar
98850 80592
OFFERS COACHING for
IIT - NEET - BITSAT

# మంచినీటి చెరువులకు నీరు విడుదల



యానాం: నియోజకవర్గంలోని రెండు గ్రామాల మంచినీటి చెరువులకు ఇంజన్ ద్వారా నీటిని విడుదలచేశారు. మంగళవారం ఉదయం కనకాలపేటలోని ఏడు ఎకరాల మంచినీటి చెరువులకు పరిపాలనాధికారి దవులూరి సుబ్ర మణ్యేశ్వరరావు, ప్రజాపనులశాఖ ఇఇ. రాం దాసులు స్విచ్ ఆన్‌చేసి మంచినీటి చెరువులకు నీటిని విడుదలచేశారు. కనకాలపేట, ఫ్రెంచి ఛానల్ కాలవ ద్వారా వచ్చిన నీటిని మోటర్ల ద్వారా చెరువులో నింపటానికి నీటి పనులను ఆయన ప్రారంభించారు.

ఇప్పటి వరకు నీటితో నిండిఉన్న మంచినీటి చెరువులోని సోమవారం చెపలు పట్టడంతో నీరు చెడువాసన రావడంతో వాటిని బయటకు తొలగించి ఆరబెట్టి నీటితో నింపాలని ప్రజాపనులశాఖ అధికారులను పరిపాలనాధికారి ఆదేశించారు. దరియాలతిప్ప లోని 21 ఎకరాల మంచి నీటి చెరువులోకి నీటి నింపే కార్యక్రమాన్ని ప్రారంభించారు. చెరవులోని పేరుకుపోయిన చెత్తాచెదరాన్ని తొలగించి చెరువుల్లో ఇసుకను నింపి నీటి నిల్వలు ఉండేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించేలా వాటర్ ఫిల్టర్ తగుమోతాదలలో చేయాలన్నారు. పరిశుభ్రమైన నీరు అందకపోతే అంటురోగులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అజాగ్రత్త వహిస్తే కఠిన చర్యలు సంబంధితులపై తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇఇ మేడిశెట్టి శ్రీనివాసు, జెఇ. ఎంవై హుసేన్, వెంకన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటంతోనే రైల్వేస్టేషన్ సాధ్యం

## - ధర్మాన



శ్రీకాకుళం: మంగళవారం ఉదయం స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు, మాజీ మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావు నివాసం వద్ద శ్రీకాకుళం పట్టణ రైల్వేస్టేషన్ సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులైన గుండబాల మోహన్, గంజి ఆర్ ఎజ్రా శ్రీకాకుళం పట్టణానికి రైల్వేస్టేషన్ ఏర్పాటుకొరకు వినతిపత్రాన్ని అందచేశారు. దీనిపై ధర్మాన స్పందిస్తూ ఈసరికే రైల్వేస్టేషన్ ఉండాలని, దీని కొరకు తాను కూడా రైల్వే సాధన సమితితో కలిసి పోరాటం చేస్తానని తెలియజేశారు. ఈ సమస్యను జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్తానని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి లీగల్ అధ్యక్షులు చిరంజీవి, పట్టణ అధ్యక్షులు సాధు వైకుంఠరావు మరియు సాధన సమితి సభ్యులు పి. ఛంద్రపతిరావు, అమీరుల్లాభేగ్, కె. శోభారాణి, వై శ్రీనివాసరావు, పి. భాగ్యచంద్రరావు, ఆర్.పి. రావు, డి.పి.దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఆనందరావు జన్మదిన వేడుకలు



అమలాపురం : అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్‌లో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, హెూం శాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప సమక్షంలో ఎమ్మెల్యే ఆనందరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ఎమ్మెల్యే బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి చినరాజప్పకు తినిపించారు. అమలాపురం నియోజకవర్గంలోని అల్లవరం, ఉప్పలగుప్తం, అమలాపురం పట్టణాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు ఆయనకు పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# జాలాదిని పరామర్శించిన బండారు సంజీవ్



రావులపాలెం: ఇటీవల పాము కాటుకు గురై కోలుకుంటున్న జాలాది సహదేవుడును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు యువ నాయకుడు బండారు సంజీవ్ పరామర్శించారు. ఈ సందర్భముగా సంజీవ్ సహదేవుడు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట సర్పంచ్ కుడుపూడి వెంకటేశ్వర్లు, కొత్తపేట ఆసుపత్రి కమిటీ చైర్మన్ అల్లూరి సత్తిరాజు, వైస్ ప్రెసిడెంట్ గోపిశెట్టి సత్తిబాబు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు శ్రీనివాస్, వెలుగొట్ల త్రిమూర్తులు, గోపాలపురం పిహెచ్‌సి డైరెక్టర్ పోలవరపు శ్రీనివాస్, మాజీ ప్రెసిడెంట్ మారే బుద్దడు, ఎమ్‌పిటిసి కృష్ణంరాజు, వార్డు సభ్యులు, నీటి సంఘం, హైస్కూలు, సొసైటీ అధ్యక్షులు, మెంబర్లు తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ వాడవద్దని విద్యార్థుల ర్యాలీ

యానాం : డ్రగ్స్ వాడకానికి యువత దూరంగా ఉండాలంటూ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్లాకార్డులు చేతబూని యానాం పురవీధులలో డ్రగ్స్ వాడకంపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ఎత్తున నినాదాలుచేస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీచేస్తు ర్యాలీ నిర్వహించారు. మత్తుపదార్థాల భారీన యువత పడకుండా వాటి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం సర్వనాశనం అయిపోతుందని వీటికి దూరంగా ఉండాలని నివాదాలు చేశారు. ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు, తదితరుల పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలి

తాళ్లరేవు: ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించడంతో పాటు పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని గుర్రిపూడి ఎత్తిపోతల పథకం చైర్మన్ మందాల సత్యనారాయణ అన్నారు. సొల్లంగిపేట ప్రాథమిక పాఠశాలలో నోట్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఇ మల్లికార్జునరావు ప్రోత్సాహంతో బెంగుళూరుకు చెందిన డివి రామగిరి ఆర్థిక సహాయంతో 85 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలను బహుకరించారు. ఈ పుస్తకాలను చైర్మన్ మందాల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు బిహెచ్. సత్యవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందచేశారు. పాఠశాలలో ఆంగ్ల విద్యను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.పుల్లారెడ్డి, సత్యవతి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కేన్సర్ చికిత్సకు రూ.3లక్షల ఆర్థిక సాయం

## అమలాపురం ఎంపీ డా.పండుల రవీంద్రబాబు

కాకినాడ: కొత్తపేట మండలం చెందిన వానపల్లికి చెందిన బండారు శివ ప్రసన్న కుమార్‌కు ప్రధాన మంత్రి సహాయనిధి నుండి రూ.3లక్షల ఆర్థిక సాయం మంజూరు అయినట్లు అమలాపురం ఎంపీ డా.పండుల రవీంద్రబాబు ఢిల్లీ నుండిఒక ప్రకటనలో తెలిపారు.బండారు శివ ప్రసన్న కుమార్ కేన్సర్ వ్యాధితో బాధపడుతు గత కొద్ది రోజుల క్రితం హైదారాబాదులో ఒమేగా హస్పటల్‌లో చికిత్స పొందుచున్నాడు. వైద్యులు సూచన మేరకు రెండు వారలు కొకసారి కిమో థెరపి 12 దఫాలగా చేయించుకోవలసి ఉంది.ఈ చికిత్స కోసం రూ.6 లక్షల మంజూరు చేయవలసినదిగా ఎంపీ డా.రవీంద్రబాబును కోరగా.ఆయన స్పందించి ప్రధాన మంత్రి సహయనిధి కోరగా మంగళవారం ప్రధాన మంత్రి సహయనిధి నుండి రూ.3లక్షల ఆర్థిక సాయం మంజూరు అయనట్లు ఎంపీ తెలిపారు.

# ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై అమృతం షార్టు ఫిల్మ్

కాకినాడ : కాకినాడలో అమృతం లఘు చిత్రం యూనిట్ హల్‌చల్ చేసింది.స్థానిక అచ్చుతాపురం గేట్ వద్దస్టార్ నైన్ ఎంటర్‌టైన్ మెంట్ ్స బ్యానర్‌పై అమృతం షార్ట్‌ఫిల్మ్ చిత్రీకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాజుకర్రి మాట్లాడుతూ అమృతం షార్ట్‌ఫిల్మ్ కొబ్బరి బొండాం అంటే అమృతం అనే విధంగా ఈ లఘు చిత్రం రూపొందించడం జరిగిందన్నారు. శీతల పానీయాలు వీడి ప్రకృతి వరప్రసాదిని యైన కొబ్బరిబొండాం సేవిస్తే ఆరోగ్యంగా జీవించ వచ్చు అనే సారాంశమే ఈ లఘుచితర్ం అన్నారు. ఈ చిత్రంలో రాయపల్లి శ్రీనివాస్ ప్రధాన పాత్ర పోషించగా, డా.ప్రభోద్‌కుమార్ , వెంకట్రావు, కె.రవిశ్రీ, ఎంఎస్‌కె స్వామి, కె.వెంకట్ తదితరులు సహనటులుగా నటించారు. ఈషార్టు ఫిల్మ్‌కు కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాత, దర్శకత్వం, రాజుకర్రి వహించారు.

# కాకినాడలో టీడీపీ కార్యవర్గ సమావేశం

అన్నవరం: తూ.గో.జిల్లా మంగళవారం కాకినాడలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో జరిగిన కార్యవర్గ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ రాజాల.చిట్టిబాబు మాట్లాడుతూ ఈ నెల 30న నెల్లూరులో జరిగే రాష్ట్ర దళిత తేజం మహాసభకు టీడీపీ శ్రేణులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలివెల.సతీష్, బత్తిన.అప్పారావు మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం ఎదురుచూపులు

కొత్తపల్లి: తాగడానికి మంచినీళ్లు లేక మూడు రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు కొత్తపల్లి మండలంలో గత మూడు రోజులుగా తాగునీరు, వంట చేసుకోవడానికి కూడా నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొత్తపల్లి ప్రజలు వాపోతున్నారు. ఎప్పుడెప్పుడు కుళాయి వస్తదని మహిళలు ఎదురుచూపులు చూస్తున్నారు మంచినీళ్లు లేక పోతే ఎలా బతకాలని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మంచి నీళ్లు రాక వంట చేసుకోవడం కూడా ఇబ్బందిగా అవుతుందని తెలిపారు. వాకతిప్ప గ్రామంలో ఉన్న సూరప్ చెరువులో రక్షిత మంచి నీటి ప్రాజెక్టుల నుంచి కొత్తపల్లి మండలానికి తాగునీటిని సరఫరా చేస్తుంది సరఫరా అయ్యే ప్రధాన పైపులైన్ దెబ్బతినడంవల్ల తాగునీరు అందక పోవడమే కారణం అయి ఉండొచ్చు. అయినా మూడు రోజులుగా పైపులైను బాగు చేయకుండా ప్రజలు ఇబ్బంది పెట్టడం న్యాయమా అని తాగునీటి కోసం ఎదురుచూస్తున్న ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# బకాయిదారుల పేర్లు టివిలో ప్రచారం చేస్తాం

## - గవర్నర్ కిరణ్‌భేడి

యానాం : పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పేరుకుపోయిన మొండి బకాయిదారుల పేర్లు టివిలో ప్రచారం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి ప్రకటించారు. విద్యుత్ పొదుపు, నగదు పొదుపు అనే అంశంపై ఆ శాఖ అదికారులతో కిరణ్‌బేడి సమిక్షాసమావేశం నిర్వహించారు. ఏడాదికి రూ. 1300 కోట్లు విద్యుత్ సరఫరా నిమిత్తం ఖర్చు అవుతుండగా యేటికి రూ. 100 కోట్ల వరకు వసూలు కాకుండా ఉండిపోతున్నట్లు అధికారులు వవివరించారు. పుదుచ్చేరి వ్యాప్తంగా 25000 మంది బకాయిదారులు ఉన్నారని వీరినుంచి రూ. 120 కోట్లు వినిమయ ఛార్జిలు వసూలు కావలసి ఉందన్నారు. బకాయిదారులు తమ పేర్లను పత్రికల్లో, టివిలో, ఎఫ్ఎం రేడియోలలో ప్రకటించకుండా ఉండాలనుకుంటే బకాయిలు తక్షణం చెల్లించాలని కిరణ్‌బేడి పిలుపునిచ్చారు. బకాయిల వసూలు విషయంలో ఎలాంటి రాజకీయాలు, మినహాయింపులు ఉండబోవన్నారు. ప్రభుత్వ శాఖలు 10 శాతం విద్యుత్‌ను పొదుపు చేయడానికి ప్రయత్నించాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు ఈబిల్లు ద్వారా ఛార్జీలు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో గవర్నర్ కార్యదర్శి దేవనికి దాసు, విద్యుత్ శాఖ కార్యదర్శి ప్రసాంత్ పాండే, ఎస్ఈ విభాగధపతి డి. రవి. పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణంలో అలక్ష్యం వహిస్తే జీతాలు నిలుపుదల

**35054 మరుగు దొడ్ల నిర్మాణ పనులు, 2240 జియోట్యాగింగ్ పనులు సత్వరమే పూర్తిచేయాలి**

**గ్రామ పంచాయతీల్లో ఘన వ్యర్థాల యూనిట్ల ఏర్పాటుకు వెంటనే స్థలాలు గుర్తించాలి**

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం: మరుగుదొడ్ల నిర్మాణం, వాటి జియోట్యాంగ్ పనుల్లో అలసత్వం వహిస్తే జీతాలు నిలుపుదల చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ ఈ నెలాఖరులోపు పనులన్నీ పూర్తిచేయాలని ఆదేశించారు. మంగళవారం రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, తాహసిల్దార్లతో వీడియోకాన్ఫరెన్సు నిర్వహించి ఉపాధి హామీ పనుల ప్రగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంకా 30 వేల 54 మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయాల్సి ఉందని వాటిని ఈ నెలాఖరు లోపు పూర్తిచేయాలని ఆదేశించారు.

**ఘన వ్యర్థాల యూనిట్ల ఏర్పాటుకు స్థలాలను వెంటనే గుర్తించాలి**

గ్రామ పంచాయతీల్లో ఘన వ్యర్థాల యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాల గుర్తింపు అంశం ఇప్పటి వరకూ ఒక కొలిక్కి రాకపోవడంపై కలెక్టర్ ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. స్థలాల గుర్తింపు విషయంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, మండల అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశాలు నిర్వహించి స్థలాలను ఖరారు చేయాలని ఆదేశించారు.

ఉపాధిహామీ పథకం క్రింద గత నాలుగేళ్లలో జిల్లాలో చేపట్టిన పలు పనులు ఇంకా అసంపూర్తిగా వదిలేయడం జరిగిందని వాటిని ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 ఎ.శిరి, డ్వామ పి.డి. కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణవేణి, జిల్లా పరిషత్ ఇన్‌చార్జి సిఇఒ రమణమూర్తి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఇ. మెహర్ ప్రసాద్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# భీమిలిలో పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించిన ఎపిఎల్ఎ కమిటీ సభ్యులు



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్ గొల్లపల్లి సూర్యారావు మరియు సభ్యుల బృందం మంగళవారం మధ్యాహ్నం భీమిలి బీచ్, పరిసర ప్రాంతాలలో టూరిజం శాఖ చేస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. టూరిజం శాఖ ఇడి శ్రీనివాసన్ అభివృద్ధి పనులపై కమిటీకి వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ - భీమిలి బీచ్ కారిడార్ అభివృద్ధికి 2015 - 16 ఆర్థిక సంవత్సరంలో రూ. 13.49 కోట్లు నిధులు మంజూరైయాయన్నారు. భీమిలి బీచ్ సుందరీకరణ పనులలో భాగంగా నడకదారి, బీచ్‌కు మెట్లదారి, కళాఖండాలు అభివృద్ధికి సంబంధించి రూ. 45 లక్షలు పనులు పూర్తిచేయడమైనదన్నారు.

డచ్ సమాదుల, సెయింట్ పీటర్ చర్చి వద్ద పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ. 13.35 లక్షలతో పనులను పూర్తిచేయడమైనదన్నారు. తొట్లకొండ బౌద్ధరామాల అభివృద్ధికి రూ. 220 లక్షల పనులను పూర్తిచేయడం జరిగిందని కమిటీకి వివరించారు. కమిటీ పర్యటనలో భాగంగా జిల్లా టూరిజం అధికారి పూర్ణిమా దేవి, మండల తాహసిల్దార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇండియన్ మోడ్రన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

విశాఖపట్నం : ఇండియన్ మోడ్రన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, విశాఖపట్నం విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 50 మంది విద్యార్థులకు విశాఖ తూర్పునియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామక్రిష్ణబాబు చేతుల మీదుగా బ్లాక్‌బెల్ట్, బ్రౌన్‌బెల్ట్, బ్లూ బెల్ట్ మరియు ఎల్లో బెల్ట్‌లతో సర్టిఫికెట్స్ అందచేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను మరియు చీఫ్ కోచ్ ఎం.వి. రమణ మరియు కోచ్ రేమో యాదవ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వెలగపూడి రామక్రిష్ణబాబు మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అమ్మాయిలకు ఆత్మరక్షణకు కరాటే చాలా అవసరమని, అందరు ఆడపిల్లలు కరాటే నేర్చుకోవాలని ఆత్మరక్షణతోపాటు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. చీఫ్ కోచ్ ఎంవి రమణ మన ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా వివిధ రాష్ట్రాలలో అమ్మాయిల ఆత్మ రక్షణ కోచింగ్ క్యాంప్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు ప్రెసిడెంట్ కాళ్ళ శంకర్ మరియు ఇండియన్ మోడ్రన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్‌లు పాల్గొన్నారు.



## మంత్రి సాక్షిగా జరుగుతున్న ఇసుక దందాపై విచారణ ఏదీ?

### వైయస్సార్ సమన్వయకర్త మజ్జిశ్రీనివాసరావు ప్రశ్న

విజయనగరం: జిల్లాకు చెందిన రాష్ట్ర భూగర్భ గనుల శాఖామంత్రి సుజయకృష్ణ రంగారావు కనుసన్నలలో జరుగుతున్న ఇసుక దందా దోపిడీ ఘటనలపై విచారణ జరిపి దోపిడీదారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) కలక్టరును కోరారు.మంగళవారము స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశములో ఆయన మాట్లాడారు.జిల్లాలోని గోస్తనీ, చంపావతి, వేగావతి, సువర్ణముఖి, నాగావళి నదులలో గల ఇసుకను తెలుగుదేశం నాయకులు మంత్రి అనుచరులు అక్రమ త్రవ్వకాలు ద్వారా కోట్లు కూడ బెట్టుకుంటున్నారని దీనివెనక మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు హస్తం ఉందని ఆయన ఆరోపించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తూ "ఇసుక ఉచిత సరఫరా" అని , ఎన్నికలు సమీస్తున్నందున ట్రాక్టరు 30రూపాయలని, లారీకి 60రూపాయలనడం విడ్డూరంగా ఉందని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. ఆ ధరలకు ఇసుక ఎక్కడైనా దొరుకుతుందా ఆయన ప్రశ్నించారు. గత నాలుగేళ్లు ప్రభుత్వం ఇసుక పంపిణీ విధానంపై నాలుగు ప్రకటనలు, జీ.ఓలు విడుదల చేసి ప్రజలను అయోమయానికి గురి చేసిందన్నారు.

ఇసుక రీచ్‌లు నిర్వహణ డ్వాక్రా మహిళలు చూచుకుంటారని ఒకసారి, ప్రభుత్వమే నిర్వహిస్తుందని మరోసారి భూమికి సంభందించిన పట్టాదారులు అని తాజాగా కలక్టర్లుకి బాద్యతలప్పగించినట్లు చెప్పడం చూస్తుంటే ప్రభుత్వానికే దీనిపై నిర్ధిష్టమైన విధానం లేదని శ్రీనివాసరావు విమర్శించారు. అధికార పార్టీనాయకులు గనుల శాఖామంత్రి అండతో ట్రాక్టరుకి ఆరువేలు, లారీ పన్నెండువేలు చొ॥న అక్రమ అమ్మకాలతో ఆ పార్టీ నాయకులు , ఎమ్మెల్యేలు కోట్లు కూడ బెట్టుకున్నారని ఆయన ఆరోపించారు. డెంకాడ, కోటగండ్రేడు, పాల్తేరు, పినపెంకి గ్రామాల పరిధిలో మరింత ఇసుక దోపిడీ జరుగుతుందన్నారు.జిల్లాలో అన్నింటా అవినీతి అగ్రభాగాన నిలిచిందని చివరకు మరుగుదొడ్లుకు సంభందించిన నిధులు కూడా అధికార పార్టీనేతలు, ప్రభుత్వ అధికారులు వాటాలుగా పంచుకుంటున్నారని శ్రీనివాసరావు విరుచుకు పడ్డారు.తెర్లాం మండల అభివృద్ధి అధికారి అక్కౌంటులోకి 15 కోట్లు రూపాయలు ఓ.డి.ఎఫ్.నిధులు జమకావడం అచ్చట మరుగుదొడ్లు కట్టకుండా నిధులు కొల్ల గొట్టిన ఘటన వెనక మంత్రి సుజయకృష్ణ ఉన్నారని ఆయన తీవ్ర ఆరోపణ చేశారు.

## దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న మోడీ ప్రభుత్వం

### డా.కంభంపాటి హరిబాబు



విశాఖపట్నం: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని డా.కంభంపాటి హరిబాబు పునరుద్ఘాటించారు. మంగళవారం కైలాసగిరి రోప్‌వే దరి అప్పుఘర్‌నందున్న ఎంపీ కార్యాలయపు ఆవరణలో విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న దివ్యాంగులకు బ్యాటరీ సహాయంతో నడిచే మూడు చక్రాల మోటారు సైకిళ్లను అందజేశారు. కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 'ఆదిప్' స్కీములో భాగంగా 80శాతం పైబడి అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు ఈ సైకిళ్లను అందజేస్తున్నామని, 37వేల రూపాయలు యూనిట్ ధర కలిగిన సైకిల్‌కు నరేంద్రమోడీ ప్రభుత్వం 25వేల రూపాయలు చెల్లిస్తుండగా, 12వేల రూపాయలు లబ్ధిదారుడు వాటాకాగా, వారిపై ఆర్థిక భారం పడకుండా ఉండాలనే సదుద్దేశ్యంతో విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి నిధులు వెచ్చించి ఇదివరలో 50, ఇప్పుడు 93మంది లబ్ధిదారులకు ఉచితంగా ట్రై సైకిళ్లు అందజేస్తున్నామని హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యులు పి.వి.యన్.మాధవ్, పి.విష్ణుకుమార్‌రాజు పాల్గొని దివ్యాంగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇందు బాజాపా నగర అధ్యక్షులు యం.నాగేంద్ర, పి.వి.నారాయణరావు, ఆర్.రవికుమార్, వెంకటేశ్వరరావు, ఎ.అర్జున్, పరిమిత బెనర్జీ, నాని, రామం, హుస్సేన్, గుండు రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ అది ఆంధ్రసేవసంఘం ఆద్వర్యంలో అబెద్కర్ కొలని లో శ్రీ శ్రీ శ్రీ పైడి మాంబఅమ్మవారి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది .ఈ సందర్బముగా శ్రీ శ్రీ శ్రీ పైడి మాంబఅమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అదితిగావై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ సనపల చంద్రమౌలిగారు పాల్గొన్నారు ఈ సందర్బముగా ఆయన మాటలాడుతూ పండగ ఎర్పాటులు చాల బాగునాయని కమిటి సభ్యలును అభినదించారు ఈ కార్యక్రమంలోశ్రీ ఎష్ట్ర .జాఘ్నాధం సెక్రటరీ గారు మరిము విశ్వనాధరాజు గ్రామప్రజలు పాల్గొన్నారు .

## ప్రజలతో ముఖాముఖి



అనంతగిరి : బుదవారం మండలంలోని మారుమూల పంచాయతీ రొంపల్లిలో అరకు లోయ శాసన సభ్యులు కిడారి సర్వేశ్వరరావు ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పర్యటించారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందుతున్నవీ లేనివీ ప్రజలడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమములో కోటపర్తి శింహాచలం శ్రీరాములు వైయస్సార్ పార్టీకి చెందిన 50మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమములో అరకు లోయ మాజీ ఎమ్మెల్యే సీవేరి సోమా, అనంతగిరి ఎంపీపి గుజ్జెల పైడితల్లి, జిల్లా పరిషత్ ఉపాద్యక్షుడు కొట్యాడ అప్పారావు , జన్ని అప్పారావు జోగులు గుమ్మకోట ఎంపీటీసీ కొర్రకొండమ్మ పెదపల్లి గన్నారావు మండల తెలుగు దేశం పార్టీ అద్యక్షుడు బుజ్జిబాబు కార్యదర్శి ఆనందరావు పాల్గొన్నారు .



*గ్రేటర్ విశాఖ 41వ వార్డు ఆశవానిపాలేనికి చెందిన ఆర్.శంకర్ అనే వ్యక్తి గుండెపోటుతో మరణించారు. ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు చంద్రన్న బీమా పథకం కింద ప్రభుత్వం వారు 2 లక్షల రూపాయలను ప్రకటించారు. ఇందులో భాగంగా ముందస్తుగా 5 వేల రూపాయలను మృతుని భార్య నీలవేణికి అందజేస్తున్న 41వ వార్డు టిడిపి మాజీ కార్పొరేటర్ పెంటకోట త్రినాథ్, వార్డు యువ నాయకులు కార్తీక్ కుట్టా, అజయ్ బాబు, బీమా మిత్ర అధికారి భవాని, నాగల అప్పలరాజు, నర్సింగ్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.*

## జియో ప్రారంభం కోసం ఎదురుచూపు

కొయ్యూరు : మండల కేంద్రంలో జియో సెల్ నెట్ వర్క్ ప్రారంభం కోసం వినియోదారులు ఎదురుచూస్తున్నారు. మండల కేంద్రంలోని శింగవరం వద్ద ఎపిజివిబి పక్కగా జియో నెట్ వర్క్ టవర్ నిర్మించి నెలలు గడుస్తున్నా సరే ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. ప్రస్తుతం ఉన్న బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సక్రమంగా పని చేయక తరచూ సాంకేతిక లోపాలుతలెత్తడంతో పాటు ఎప్పుడూ బిజీబిజీ రెస్పాన్స్ రావడం వినియోగదారులను అసహనానికి గురి చేస్తోంది. అలాగే విద్యుత్ సరఫరా నిలిచినప్పుడల్లా సెల్ సంకేతాలు నిలిచిపోతున్నాయి. దీనితో విసిగిపోయిన బిఎస్ఎన్ఎల్ సెల్ వినియోగదారులు జియో నెట్‌వర్క్ ప్రారంభం కోసం అతృతగా ఎదురు చూస్తున్నారు.

## ప్రైవేటు పనులపై మున్సిపాలిటీ శ్రద్ధ

యలమంచిలి రూరల్ : పట్టణంలో తాగునీటికి ప్రజలు అల్లాడుతుంటే మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రైవేటు పనులకు తాగునీటిని సరఫరా చేస్తుండంపై ప్రజలు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో రెండు మూడు రోజులకొకసారి మాత్రమే కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. అదీ రెండు బిందెలు కూడా అందకపోవడంతో ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో మున్సిపాలిటీ వాటర్ ట్యాంకుతో భవన నిర్మాణదారులకు నీటిని సరఫరా చేయడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నాడు. ఒక భవన నిర్మాణానికి మున్సిపల్ వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. దీంతో స్థానికులు మున్సిపాలిటీ సిబ్బంది తీరును ప్రశ్నించారు. తాగడానికి నీరు ఇవ్వడం లేదు గానీ ప్రైవేటు పనులకు తాగునీటిని సరఫరా చేస్తూ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రైవేటు వ్యాపారం మానుకొని ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

గొలుగొండ : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లుగా గొలుగొండ తహశీల్దార్ అంబేద్కర్ అన్నారు. మంగళవారం మండలంలో అమ్మపేట, పొగచెట్ల పాలెం, జమ్మాదేవిపేట గ్రామాల్లో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు జరిగాయి. అమ్మపేటలో జరిగిన కార్యక్రమంలో పాల్గన్న అంబేద్కర్ మాట్లాడుతూ 22 ఏ జాబితాలో ఉన్న భూములు వివరాలు రైతులు ముందుంచు తున్నామన్నారు. దీనిపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న రైతులు తమ దగ్గరున్న పత్రాలతో రెవెన్యూ అధికారులు సంప్రదించాలన్నారు.

## ప్రజలందరికి మంచినీరు అందిస్తాం

### సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనివాసరావు



సబ్బవరం : ప్రజలందరికి మంచినీరు అందిస్తామని మేజర్ పంచాయితీ సర్పంచ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. మండల కేంద్రంలో ఉన్న పెదనాయుడుపాలెం శివారు కొత్తరోడ్డు గుడి దగ్గర మంగళవారం తాగునీటి బోరుకు సబ్బవరం మేజరు పంచాయితీ సర్పంచ్ శంకుస్థాపన చేశారు. పంచాయితీ నిధులతో ఈ బోరు తీయిస్తున్నామని తెలిపారు. ప్రజలందరి సౌకర్యార్థం కోసం ఈ ప్రాంతవాసులకు మంచినీటికి ఇబ్బందులకు గురి కాకుండా ఉండాలనే ఉద్ధేశ్యంతో ఈ బోరు తీయిస్తున్నామన్నారు. గొట్టాల ద్వారా మంచినీరును కొత్తరోడ్డు దగ్గర ట్యాంకుకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డు మెంబర్లు సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి), పి.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల్లో సంతృప్తి పెంచండి

### రెవెన్యూ డీలర్లకు ఆర్డీవో ఆదేశం

నర్సీపట్నం : చౌక ధరల దుకాణాల్లో వినియోగదారుల సంతృప్తిశాతాన్ని మరింతగా పెంచాలని నర్సీపట్నం ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు డీలర్లను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డివిజనల్‌లోని ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమర మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సంతృప్తి సగటు 69శాతం ఉండగా విశాఖలో 75శాతం ఉన్నప్పటికీ 95శాతం మందిని సంతృప్తిపరచాలన్నారు. సరఫరాచేసే సరుకు నాణ్యత, తూనికలతో పాటు మర్యాద, మన్ననలతో కొనుగోలు దారులనుఆకట్టుకోవచ్చునన్నారు. కప్రజలకు సేవలు అందించే శాఖలలో పౌరసరఫరాలశాఖ ముందు వరుసులో ఉంటుందన్నారు. వ్యాపార దృక్పదాన్ని తగ్గించుకొంటూ సేవాతత్పరత, మానవత్వంతో పని చేయాలన్నారు. వినియోగదారుల నుండి ఫిర్యాదు వస్తే ఆ డీలర్‌ను ఉపేక్షించబోమన్నారు. జులై 1వ తేదీ నుండి నిబంధనలు మరింత కఠినంగా అమలు చేస్తామన్నారు. గిడ్డంగుల నుండి సరుకులు తీసుకువచ్చి 15వ తేదీ కల్లా అమ్మకాలు పూర్తి చేయాలన్నారు. డీలర్లుగా బినామీలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదని స్పష్టం చేశారు. సహాయ పౌరసరఫరాలశాఖఅధికారి కె.మధుసూధనరావు మాట్డాఉతూ ఈ పాస్ మిషన్లలో ఎటువంటి లోపాలు తలెత్తినా వెంటనే తెలియజేస్తే తక్షణం తగిన మరమ్మత్తులు చేస్తామన్నారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలిగించకూడదన్నారు. చనిపోయిన వారి పేరును వెంటనే తొలగించాలని ఆదేశించారు. నిబంధనలలో దేనిని అమలు చేయకపోయినా కఠిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, 10 మండలాల డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మారువారం పండగ







*గ్రేటర్ విశాఖ 39వ వార్డు మాధవధారలో కొలువై ఉన్న శ్రీ కుంచుమాంబ అమ్మవారి పండుగ మహొత్సవాలలో భాగంగా మారువారం (మంగళవారం) అమ్మవారి దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. పండగ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ పండగ మాధవ సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.*
*ఇందులో భాగంగా అమ్మవారి ప్రత్యేక పూజలలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్న నగర టీడీపీ ప్రచార కార్యదర్శి సనపల పాండురంగారావు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి మరియు మాధవ సమాజం సభ్యులు.*

# విశాఖలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ



రాహుల్ దేవ్ శర్మ, ఎక్సైజ్ శాఖ సిబ్బంది సహా పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం కారణంగా జరిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ ముందుకు సాగింది.

విశాఖ జిల్లాలో గంజాయి అక్రమ సాగు, రవాణాను అడ్డుకునేందుకు మరింత కఠిన చర్యలు తీసుకోవడం సహా ఆ ప్రాంతంలోని వారికి లాభసాటిగా ఉండే ప్రత్యామ్నాయ పంటలను చేరువ చేసేందుకు కృషి చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

విశాఖ సిటీ: మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విశాఖ బీచ్ రోడ్డులో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. వైఎంసీఏ నుంచి నోవాటెల్ హోటల్ వరకు సాగిన ర్యాలీలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కమిషనర్ లక్ష్మీ నరసింహం, ప్రొహిబిషన్ డైరక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్పీ



# నూతన ఉత్సాహంలో నగర వైకాపా

- విశాఖ లోక్‌సభ ఇన్‌ఛార్జి ఎంవివి నియామకం పట్ల సర్వత్రా హర్షం
- లోక్‌సభతో పాటు అన్ని నియోజకవర్గాల్లో వైకాపా జెండా ఎగరేస్తాం



విశాఖ సిటీ : ఓవైపు క్షేత్ర స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అధినేత జగన్మోహన్ రెడ్డి నిరంతరం శ్రమిస్తూ ఉంటే ఆయన ఆశయాలకు అనుగుణంగా రాజన్న రాజ్యం నెలకొనేందుకు తన వంతు పార్టీకి సేవలందించేందుకు నగరానికి చెందిన ప్రముఖ 'రియల్' వ్యాపారవేత్త ఎంవివి బిల్డర్స్ అధినేత ముళ్ళపూడి వీర వెంకట సత్యనారాయణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అధినేత జగన్ సమక్షంలో చేరారు. మహా విశాఖ నగర లోక్ సభ స్థానానికి ఇన్‌ఛార్జిగా నియమింపబడాలంటే ఎదుట పార్టీల నేతలకు దీటుగా ఉండేందుకు సమ ఉజ్జీగా ఉండేవారిని నియమించడంలో భాగంగా అన్ని విధాలా అర్హులైన ఎంవివి సత్యనారాయణకు ఆపదవి కట్టబెట్టడం ఎంతైనా ముదావహం. జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు జనం నీరాజనం చేపడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కనీ వినీ ఎరుగని ప్రభంజనం కనిపిస్తోందన్నారు. జగనన్నతో రాజన్న రాజ్యం తిరిగి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో జరగనున్న జగన్ పాదయాత్రలో తాను కూడా పాల్గొని అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తానని ప్రముఖ 'రియల్' వ్యాపారవేత్త ఎంవివి బిల్డర్స్ అధినేత ముళ్ళపూడి వీర వెంకట సత్యనారాయణ తెలియజేశారు. ముళ్ళపూడిని కలిసి అభినందనలు తెలిపిన వారిలో వైకాపా నేతలు కొయ్య ప్రసాదరెడ్డి, రాష్ట్ర యువజన శాఖ కార్యదర్శి ఆళ్ళ శివగణేష్, నల్లా రవికుమార్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి చుక్కా శివకిషోర్ రెడ్డి, పోతల ప్రసాద్ తదితరులున్నారు.



# బ్యాంక్ రుణాలు చెల్లిస్తా..

## భారత్ దెబ్బకు దిగొచ్చిన మాల్యా

న్యూఢిల్లీ : బ్యాంకులకు వేల కోట్ల రుణాలు ఎగనామం పెట్టి లండన్ పారిపోయిన లిక్కర్ కింగ్ విజయ్ మాల్యా ఎట్టకేలకు దిగొచ్చాడు. భారత ప్రభుత్వం అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెంచడంతో ఆయనకు దిగిరాక తప్పలేదు. బ్యాంకులకు బకాయి పడ్డ రుణాలన్నింటినీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్టు మాల్యా ప్రకటించాడు. ఈ మేరకు ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి ఏప్రిల్ 15వ తేదీనే లేఖ రాసినట్లు అతడు వెల్లడించాడు. తాజాగా ఆ లేఖలను బయటపెడుతూ.. వాటిపై ప్రధాని, ఆర్థిక మంత్రి నుంచి నేటివరకు ఎలాంటి బదులు రాలేదని చెప్పాడు.

ప్రభుత్వ రంగ బ్యాంకులతో ఉన్న రుణాలన్నింటినీ సెటిల్ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని మాల్యా చెప్పాడు. ఈ ప్రయత్నాలు కొనసాగిస్తుండగానే తనను బ్యాంక్ డిఫాల్టర్‌గా చిత్రీకరిస్తూ చేస్తున్న ప్రచారం చూస్తుంటే బాధ కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. మీడియాలో జరుగుతున్న ప్రచారంతో ప్రజలు తనపై ఆగ్రహంతో ఉన్నారని ఆయన పేర్కొన్నాడు.

తీసుకున్న రుణాలన్నింటినీ సెటిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నా.. భారత ప్రభుత్వం నాపై కనికరం లేకుండా వ్యవహరిస్తోంది. ఇలాంటి వ్యవహారాలతో నేను అలసిపోయా.

రుణాలను రికవరీ చేయడం సివిల్ విషయం. కానీ, నాది మాత్రం క్రిమినల్ కేసుగా వ్యవహరిస్తున్నారు అని మాల్యా అన్నాడు.

రాజకీయ నాయకులు, మీడియా నాపై అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారు.

బ్యాంకులకు రూ.9000 కోట్లు రుణాలు ఎగవేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు. నేను తీసుకున్న రుణాలన్నింటినీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నా.

## పంచాయతీ ఎన్నికలు.. హైకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో బీసీ ఓటర్ల జాబితాపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. బీసీ ఓటర్ల గణాంకాలను తెలంగాణ ప్రభుత్వం వివిధ సందర్భాల్లో తప్పుగా చూపుతోందని పిటిషనర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.అసలు బీసీల ఓట్ల శాతం ఎంతో తేల్చేవరకు గ్రామపంచాయతీ ఎనికలకు నోటిఫికేషన్ ఇవ్వొద్దని పిటిషనర్ కోరారు. 2018 పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారం బీసీ కమిషన్‌తో సర్వే నిర్వహించి.. అభ్యంతరాలను స్వీకరించాలే ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. తెలంగాణలో బీసీ ఓటర్ల లెక్క తేల్చేందుకు సమగ్ర సర్వే నిర్వహించి.. నివేదికను తమకు సమర్పించాలని బీసీ కమిషన్‌ను ఆదేశించింది.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750



విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన కె.కె. రాజును అభినందిస్తున్న విశాఖ నగర వైకాపా అధ్యక్షుడు డా. విజయ ప్రసాద్ మళ్ళ, మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త

# పర్యావరణహిత విద్యుత్ ఉత్పాదనకు 'హైడ్రోజన్'

సాగర్‌నగర్ : శక్తి వనరులు అడుగంటుతున్న నేపద్యంలో విద్యుత్ ఉత్పాదన రంగంలో డిమాండ్ కు తగినవిధంగా పర్యావరణహితంగా విద్యుత్ ఉత్పత్తిని అందించగల సత్తా హైడ్రోజన్ కు ఉందని చెన్నై ఐఐటి ప్రొఫెసర్ రసాయన శాస్త్ర నిపుణుడు డాక్టర్ రంగారావు పేర్కొన్నారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రసాయన శాస్త్ర విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంగళవారం తేది ఆయన ముఖ్యఅతిధిగా హజరయ్యారు.అధిక ఉష్ణోగ్రతల వద్ద నీటి అణువులను విభజించడం ద్వారా హైడ్రోజన్ నుంచి శక్తి ఉత్పత్తి అవుతుందని ఆయన పేర్కొన్నారు.దీనికి గాను థర్మోకెమికల్ రియాక్టర్ నిర్మాణానికి అవసరమైన పదార్థ విజ్ఞానంపై పరిశోధనలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఇంజనీరింగ్ నిపుణులు, శాస్త్ర వేత్తలు ఉమ్మడిగా చేస్తున్న అద్యయనాలను ఆయన వివరించారు.



గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు సైన్స్ మూల సిద్ధాంతాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆలోచనలలో విశ్లేషనాత్మక దృష్టి అవసరమన్నారు. ఇంజనీరింగ్‌లో కొత్తగా ప్రవేశం పొందే విద్యార్థులకు బ్రిడ్జి కోర్సుల ద్వారా శాస్త్ర అంశాలను పరిచయం చేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ, సీనియర్ ఫాకల్టీ సభ్యులు ప్రొఫెసర్ హరిహరన్, డాక్టర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్, డాక్టర్ సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో రక్షణ రంగ ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ

## - రూసా నిధులు రూ 100 కోట్లతో అభివృద్ధికార్యక్రమాలు - వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రక్షణ రంగాల ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ అందిచనున్నామని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. బుధవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహాయంతో ఏయూలో రక్షణ రంగాల ఉద్యోగులకు నైపుణ్యాలను అభివృద్ధి చేసే ప్రత్యేక కోర్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు నెలల కాల వ్యవధి కలిగిన కోర్సులను ప్రారంభిస్తామన్నారు. ఒక్కో కోర్సులో 60 మందికి ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. ఫైర్ సేఫ్టీ ఇంజనీరింగ్, ఫారిన్ లాంగ్వేజెస్, ఫిట్‌నెస్ ట్రైనర్ కోర్సులను అందిస్తామన్నారు. ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కోర్సు ఫీజును చెల్లిస్తుందని, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రక్షణ రంగాల ఉద్యోగులను ఎంపికచేసి వారికి అవసరమైన కోర్సుల్లో ఎంపిక చేయడం జరుగుతందన్నారు. జులై నెల నుంచి ఈ కోర్సులను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

ఇప్పటికే భారత వాయుసేనతో ఏడు ఎంఓయూలు చేసుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా వీరికి డిప్లమో, ఎంబిఏ, పీజీ డిప్లమో కోర్సులు, సర్టిఫికేట్‌లు జారీ చేస్తామన్నారు.భారత నావికా దళంతో చేసుకున్న రెండు అవగాహన ఒప్పందాలలో భాగంగా ఇంజనీరింగ్ కోర్సు, బిఎస్సీ (హల్ మెయింటెనెన్స్ అండ్ నేవల్ షిప్ డిజైన్‌ను) అందించడం జరుగుతుందన్నారు.ఇప్పటికే 13 కోర్సుల్లో వెయ్యిమంది వరకు రక్షణ రంగాల ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. విదేశీ భాష విభాగంలో ఎయిర్ ఫోర్స్ అధికారులకు ఫ్రెంచ్, ఉర్దు, జపనీస్, జర్మన్ భాషలలో శిక్షణ అందిచామన్నారు.

రూసా తొలిదశలో భాగంగా రూ 20 కోట్లు వర్సిటీకి వచ్చాయని, తాజాగా రెండో దశలో రూ 100 కోట్లు వర్సిటీకి వచ్చాయన్నారు. వీటితో నూతనంగా ఐఐఎంల తరహాలో అంతర్జాతీయ స్థాయిలో ఎంబిఏ కోర్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫార్మాసూటికల్స్, డ్రగ్ అనాలసిస్‌లో ప్రత్యేకంగా ప్రయోగశాలను రూ 15 కోట్లతో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న భవనాల ఆధునీకరణ, ప్రయోగశాలల ఆధునీకరణకు ఇతర నిధులను వెచ్చించడం జరుగుతుందన్నారు. క్రీడల్లో సైతం ముందుండే విధంగా ఈ విద్యా సంవత్సరంతో రెండు సౌత్ జోన్ టోర్నమెంట్‌లు, మూడు జాతీయ టోర్నమెంట్‌లకు ఏయూ ఆతిధ్యం ఇస్తుందన్నారు. భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పి. హరి ప్రసాద్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్, రక్షణ రంగాల ఉద్యోగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. నైపుణ్యాభివృద్ధి, రక్షణ రంగాల ఉద్యోగులకు సమానమైన విద్యార్హత సర్టిఫికేట్ల జారీ చేయడం వలన వారి భవిష్యత్ జీవనం ఎంతో మెరుగవుతుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఉజ్వల్ కుమార్ ఘటక్, రక్షణ రంగాల సిబ్బంది, సైనిక్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

విజయభాను

## సంపాదకీయం

### గాంధీ బోధనలు అనుసరణీయం

ఇప్పటికి 125 ఏండ్ల కిందట దక్షిణాఫ్రికాలో గాంధీని తెల్లవారికి మాత్రమే పరిమితమైన రైలు బోగీలో ఎక్కినందుకు బయటకు గెంటివేసిన ఘటన - సత్యాగ్రహమనే గొప్ప తాత్త్విక భావనకు, ఉద్యమ పంథాకు బీజంవేసి చరిత్రను మలుపు తిప్పింది. 1893 జూన్ ఏడు నాటి ఈ ఘటనను గుర్తు చేసుకుంటూ విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ దక్షిణాఫ్రికాలోని పెంట్రిచ్ నుంచి పీటర్‌మారిట్జ్‌బర్గ్ వరకు రైలు ప్రయాణం చేయడం గాంధీ బోధనలకు భారతీయుల తరపున హారతి పట్టడమే. సుష్మా స్వరాజ్ నాడు గాంధీ స్థాపించిన ఫీనిక్స్ ఆవాసాన్ని కూడా సందర్శించి మొక్కను నాటారు. నాటి చరిత్రాత్మక ఘటనకు గుర్తుగా దక్షిణాఫ్రికాలో భారీ ఎత్తున కార్యక్రమాలను అక్కడి ప్రభుత్వం చేపట్టింది. నాడు దక్షిణాఫ్రికాలో వర్ణ వివక్ష త్రీవస్థాయిలో ఉండేది. భారతీయులపై అనేక ఆంక్షలుండేవి. ఫుట్‌పాత్‌లపై నడవడం మొదలుకొని కొన్ని ప్రాంతాల్లో ప్రవేశించడం వరకు నిషేధాలు అమలయ్యేవి. గాంధీకి కూడా అనేక అవమానాలు జరిగాయి. తెల్లవారి బోగీలో నుంచి దిగిపోమని చెప్పగానే తలదాల్చడానికి ఆయన మనసు అంగీకరించలేదు. దిగడానికి నిరాకరించడంతో, ఆయనను రైలునుంచి గెంటివేశారు. దీంతో పీటర్‌మారిట్జ్‌బర్గ్ స్టేషన్‌లోని వెయిటింగ్ రూమ్‌లో చలికి వణుకుతూ, చేదు అనుభవం మనసును కలిచివేస్తుంటే రాత్రంతా గడిపారు. తాను భారత్ వెళ్ళడానికి బదులు, అక్కడే ఉండి భారతీయుల హక్కుల కోసం పోరాడాలనే దృఢ నిర్ణయానికి రావడానికి ఈ చేదు ఘటనే ప్రధాన కారణం. గాంధీ దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కుల ఉద్యమాన్ని నిర్మించే క్రమంలోనే సత్యాగ్రహం రూపుదిద్దుకున్నది. దక్షిణాఫ్రికా గాంధీ ఉద్యమ ప్రయోగాలకు వేదికైంది. దక్షిణాఫ్రికా గడ్డపై 1893 ఏప్రిల్‌లో కాలుమోపిన గాంధీ న్యాయవాదిగా తాను చేపట్టిన కేసు ముగిసిన అనంతరం ఏడాదిలోగా తిరిగిరావలసింది. కానీ ఉద్యమంలో నిమగ్నమై అక్కడే 21 ఏండ్లు గడిపారు. ఈ క్రమంలో ఆయన రాజకీయ భావాలు, నైతిక భావనలు, ఉద్యమ రీతులు మొగ్గతొడిగి వికసించాయి. అన్యాయాలను అహింసాయుతంగానే ప్రతిఘటించారు. న్యాయ పోరాటాలు నడిపారు. ఇందుకోసం ప్రజలను సమీకరించారు. దిక్కులేని భారతీయులను ఆదుకునే పెద్ద దిక్కయ్యారు. ఈ క్రమంలోనే ఫీనిక్స్ సెటిల్‌మెంట్ పేర భారతీయుల జనావాసాన్ని ఏర్పాటుచేశారు. ఒక్కొక్కరికి రెండెకరాల భూమి ఇచ్చి జీవనోపాధి కల్పించారు. సత్యాగ్రహులు అన్యాయాలపై నిరసన తెలిపే క్రమంలో ధైర్యంగా జైలుకు వెళ్ళేవారు. సత్యాగ్రహులను ఆదుకోవడానికి, ఉద్యమాన్ని నడుపడానికి ఆర్థిక చిక్కులు ఎదురవుతున్నందున ఒక వ్యవస్థ అవసరమైంది. దీంతో ఆశ్రమాన్ని పోలిన టాల్‌స్టాయ్ ఫామ్‌ను ఏర్పాటు చేశారు. ఇందులోనూ వ్యవసాయం, పశువుల పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టారు. బ్రిటిష్‌వారు తరలించిన భారతీయ నిర్బంధ కూలీలతో ఉద్యమాన్ని నిర్వహించి, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ హక్కులను సాధించసాగారు. ఈ పోరాట పంథా ఇరవయ్యవ శతాబ్దపు ఉద్యమ వ్యూహంగా రూపుదిద్దుకున్నది. ఈ వినూత్న ఉద్యమమే భారతీయ స్వాతంత్ర్య పోరాట పం థాగా మారింది. అమెరికా పౌర హక్కుల ఉద్యమాన్ని ప్రభావితం చేసింది. మార్టిన్ లూథర్‌కిం గ్ జూనియర్ వంటివారికి మార్గదర్శకమైంది. ప్రపంచవ్యాప్తంగా అహింసాయుత పోరాటాలకు బాటవేసింది. దక్షిణాఫ్రికాలో కార్యక్రమాలతో నిమగ్నమై ఉన్న గాంధీకి భారత్‌లో మితవాద వర్గానికి నాయకుడైన గోపాలకృష్ణ గోఖలే నుంచి పిలుపు అందింది. దీంతో 1905లో భారత్ తిరిగివచ్చిన గాంధీ క్రమంగా ఇక్కడి స్వాతంత్ర్యోద్యమ సారథి అయ్యారు. అప్పటికే సత్యాగ్రహం సానపట్టిన ఆయుధంగా మారింది. గాంధీజీ ప్రకారం- సత్యాగ్రహం బలహీనుడి విధానం కాదు. సాహసవంతుడి ఆయుధం. శాసనోల్లంఘనమే సత్యాగ్రహమనే అభిప్రాయం ఉన్నది. కానీ సత్యాగ్రహ భావన విస్తృతమైన ది. సత్యాగ్రహం ఒక ఆందోళన కార్యక్రమమే కాదు, ఒక తాత్త్విక భావన. ఒక పోరాట రూపమే కాదు, ఒక జీవన విధానం. గాంధేయవాదం సమగ్ర రాజకీయ- సామాజిక- ఆర్థిక చింతన. ప్రపంచమంతా హింసాయుత ఉద్యమాలు సాగుతున్నాయి. యుద్ధాలు చెలరేగుతున్నాయి. ఇటువంటి సందర్భంలో సత్యాగ్రహానికి, గాంధేయవాదానికి కాలం చెల్లిందా అనే అనుమానాలు కలుగుతుండవచ్చు. కానీ ప్రజాస్వామిక వ్యవస్థలు బలపడేకొద్దీ, ఆధునికయుగంలో గాంధీ బోధనలే అనుసరణీయమనే వాదం బలంగానే ఉన్నది. ఇందుకు తాజా ఉదాహరణ తెలంగాణ ఉద్యమమే. దశాబ్దాల పాటు రక్తసిక్తమైన తెలంగాణ నేలపై రాష్ట్ర సాధన ఉద్యమం అహింసాయుతంగా సాగి విజయం సాధించింది.

## మునుపెన్నడూ లేనంత బలంగా ఉంది : సచిన్



న్యూఢిల్లీ: మునుపెన్నడూ లేనంత బలమైన బౌలింగ్ లైనప్‌తో ఇంగ్లండ్‌తో సుదీర్ఘ సిరీస్‌లో తలపడటానికి భారత జట్టు సిద్ధమైందని దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అభిప్రాయపడ్డాడు. ఈ నెల 27, 29న ఐర్లాండ్‌తో రెండు టీ20ల సిరీస్ ఆడనున్న భారత్.. ఆ తర్వాత ఇంగ్లండ్‌తో మూడు టీ20లు, మూడు వన్డేలతో పాటు ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో.. సచిన్ టెండూల్కర్ మీడియాతో మాట్లాడుతూ భారత జట్టు బలాబలాలపై విశ్లేషించాడు.

ప్రస్తుత భారత జట్టు ఫాస్ట్ బౌలింగ్ అటాక్ మునుపెన్నడూ లేనంత బలంగా ఉంది. జట్టులో స్వింగ్ బౌలర్ భువనేశ్వర్ కుమార్, ఎత్తైన బౌలర్ ఇషాంత్ శర్మ, స్కిడ్డీ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా, వేగవంతంగా బంతులు విసిరే ఉమేశ్ యాదవ్‌లు ఉన్నారు. ఇలాంటి కాంబినేషన్‌లతో జట్టుకి అదనపు ప్రయోజనాలు చేకూరతాయి. ఇదే కచ్చితంగా అత్యుత్తమ బౌలింగ్ యూనిట్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. భారత జట్టు మేనేజ్‌మెంట్ బ్యాట్‌తో పరుగులు రాబట్టే ఫాస్ట్ బౌలర్లవైపు ఎక్కువ మొగ్గు చూపుతోంది. భువనేశ్వర్ కుమార్, హార్దిక్ పాండ్య ఇప్పటికే బ్యాట్‌తో కూడా రాణించారు. ఇంగ్లండ్ పర్యటనలో అలాంటి ఆల్‌రౌండర్లే కీలకం కానున్నారు అని సచిన్ వెల్లడించాడు. ఇంగ్లండ్ పర్యటనలో భువీ కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా సచిన్ తెలిపాడు.

## కవి సమయం

### 'వాత్సల్యం'

ఒళ్లు పులకరించేద  
గుండె జల్దరించేద  
నాడిచల్లబడేయద  
కాళ్లు-చేతులు వణుకుచుండేద  
అణువణువులో దాగి ఉన్న ప్రాణం  
అరపాదాలకు ఏరేద  
మాతా!.. పితా! మరణవార్త  
పిడుగుపాటు అయ్యేద ...'ఒళ్లు'  
నోరు మెదపకుండద  
కన్నీళ్లు జారకుండద  
కోళ్లన్ని కుప్పకూలిపోవద  
పున్నమి నరకం నుండి తప్పించుటకై;  
తలకోరవని-చితిని నిప్పంటించుటకై  
చేతులేలా వచ్చెద  
ఆ, హృదయం- ఎంత వికారం చెందేద  
...'ఒళ్లు'  
పకృతి వలయంలో  
మాతృమూర్తుల ప్రాణాలను  
హరించుకుపోయే యముడ్ని  
ఏడి-ఎక్కడని రౌద్రం చెందెద  
ఎంత దైవస్మరణ ఉండునో!  
మాతా!...పితా వియోగం చెందేకా!  
అంత దైవస్మరణను కోల్పోయద  
ఆ, మతకను - మైమరిచేది  
దశ దిశాలా! .. సంవత్సరికాలా  
ఎన్నాళ్లు - ఎన్నేళ్లు!  
ఏ మాతృమూర్తిని చూసి అమ్మా! అని  
వాపోయద  
ఏ పితృమూర్తుడి చూసి నాన్నా! అని  
భ్రమపడియద  
అస్తమించే, ఆశీరోరలపై  
గుర్తు - మచ్చలు పెట్టాం  
ఉదయ కిరణమై - మా ఉదరంలో  
ఉదయిస్తే- మీ పేర్లు పెట్టుకుంటాం  
...'ఒళ్లు'

... కవితా రచన  
యల్.సిద్ధు  
సెల్ నెం:9493531285

## పాస్‌పోర్ట్ ఇక మరింత సులభం


న్యూఢిల్లీ : పాస్‌పోర్ట్ సేవలు మరింత సరళతరం కానున్నాయి. పాస్‌పోర్ట్ సేవా యాప్‌ను విదేశాంగ వ్యవహారాల మంత్రి సుష్మా స్వరాజ్ మంగళవారం ప్రారంభించడంతో పాస్‌పోర్ట్ పొందడం మరింత సులభతరం కానుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాజా యాప్ ద్వారా పాస్‌పోర్ట్ దరఖాస్తును దేశంలో ఎక్కడి నుంచైనా పొందవచ్చని, మొబైల్ ఫోన్ల నుంచే పాస్‌పోర్ట్ దరఖాస్తును నింపవచ్చని చెప్పారు. నూతన పథకాల ద్వారా పాస్‌పోర్ట్ విప్లవం చోటుచేసుకుందని మంత్రి అభివర్ణించారు.

హజ్ యాత్రకు వెళ్లే వందలాది భారత పౌరులకు సరళీకరించిన నూతన పాస్‌పోర్ట్ దరఖాస్తు సులభతరంగా ఉంటుందని అన్నారు.

దేశవ్యాప్తంగా పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల సంఖ్యను పెంచామని, ఇవన్నీ ఇప్పుడు పనిచేస్తున్నాయని చెప్పారు. మరో 38 అదనపు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 260 పాస్‌పోర్ట్ కేంద్రాలు పనిచేస్తుండగా, త్వరలో వాటిని అన్ని లోక్‌సభ నియోజకవర్గాలకూ ప్రభుత్వం విస్తరిస్తుందన్నారు.



## నితీష్‌కు తలుపులు మూసేశాం : ఆర్జేడీ



పాట్నా: బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పొత్తుకు ఎలాంటి అవకాశాలు లేవని రాష్ట్రీయ జనతాదళ్ నేత, లాలూ తనయుడు తేజస్వి యాదవ్ అన్నారు. 'నితీష్‌తో పొత్తుకు శాశ్వతంగా తలుపులు మూసేశాం' అని మీడియాతో మాట్లాడుతూ తేజస్వి చెప్పారు.

బీహార్ సీఎం నితీష్ కుమార్ తన పదవిని వదులుకుంటే తేజస్వి ఆ పదవికి సమర్థుడని హిందుస్థాన్ అవామీ మోర్చా (హెచ్ఏఎం) చీఫ్ జితన్ రామ్ మాంఝీ సోమవారంనాడు వ్యాఖ్యానించిన నేపథ్యంలో తేజస్వి తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఫిబ్రవరిలో మాంఝీ ఆర్జేడీ సారథ్యంలోని మహాకూటమి కోసం ఎన్డీఏకు ఉద్వాసన చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా జేడీయూ, ఆర్జేడీ కలిసి పోటీ చేశాయి.

అనంతరం నితీష్ మంత్రివర్గంలో తేజస్వి ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. కాగా, 2020 బీహార్ ఎన్నికల్లో తమ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్విని ఆర్జేడీ ఇప్పటికే ప్రకటించింది.

## ఆధార్ వాడకం మరింత సురక్షితం

న్యూఢిల్లీ : ఆధార్ సమాచారం భద్రతపై ప్రజలు ఇకపై ఆందోళన చెందవలసిన అవసరం ఉండదు. వచ్చే నెల 1 నుంచి వర్చువల్ ఐడీలను అమల్లోకి తెస్తుండటంతో అసలు ఆధార్ సంఖ్యకు బదులుగా వేరొక ఐడీని సృష్టించుకుని, దానిని బ్యాంకులు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు వంటివారికి ఇవ్వవచ్చు. దీనివల్ల 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యకు అనుసంధానమై ఉన్న కీలక సమాచారానికి గట్టి రక్షణ ఉంటుంది.

ఆధార్ హోల్డర్లు కోరితే ఈ వర్చువల్ ఐడీని సృష్టిస్తారు. ఇది 16 అంకెలతో ఉంటుంది. ఇది ఆధార్ కార్డుదారుల గుర్తింపును తెలియజేసేదిగా మాత్రమే ఉంటుంది. కీలక సమాచారం మాత్రం వెల్లడి కాదు. దీంతో తమ సమాచారానికి కట్టుదిట్టమైన భద్రత ఉన్నట్లు ఆధార్ కార్డు హోల్డర్లు విశ్వసించవచ్చు.

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఏడీఏఐ) తెలిపిన వివరాల ప్రకారం ఆధార్ సంఖ్యను తెలుసుకునేందుకు వర్చువల్ ఐడీని ఉపయోగించుకోవడం సాధ్యం కాదు. ఒకరు ఒక వర్చువల్ ఐడీని మాత్రమే సృష్టించుకోవడానికి వీలవుతుంది. ఆధార్ నమోదు కేంద్రాలు, ఎంఆధార్ యాప్, యూఐడీఏఐ వెబ్‌సైట్ ద్వారా వర్చువల్ ఐడీని సృష్టించుకోవచ్చు.

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ట ; తిథి :చతుర్ధశి ఉ.7.39; జ్యేష్ఠ ఉ.9.43; సా.వ.6.26ల 8.11

బుధవారం 27-06-2018

**మేషం** : ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** : ఉపాధ్యాయు లకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. మధ్య వర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావల సిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

## సంకీర్తన



## శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామినాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుమ్రహ్మణ్యేశ్వరుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు.

**కుజదోష నివారణకు** : పార్వతీపరమేశ్వరుల మంగళ`రమె%న ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నాయధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవసేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజలందుకునే దె%వం కుమారస్వామి అని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబుతున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలుస్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. ఆరుముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు.